# శాంతి

# SANTI

విశ్వమానవ సౌభ్రాతృత్వ సందేశము గల ఆధ్యాత్మిక మాసపత్రిక

August / సెప్టెంబరు – 2025



ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్ తన్మయోభవేత్



**పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్ మహారాజ్**

జననం : 1895 మరణం : 1982

## లోకశాంతి ప్రార్థన

(వ్యక్తి శాంతికి - విశ్వశాంతికి)

పూజనీయమైన ఓ దివ్య స్వరూపా!
మా లోపలను వెలుపలను మీదను క్రిందను అంతటను
నిండియున్న ఓ సర్వాంతర్యామి! మా లోపల ప్రత్యణువు
నందును ఇమిడి యుండి మా నేత్రములకు నేత్రము,
కర్ణములకు కర్ణము, హృదయములకు హృదయము,
మనస్సులకు మనస్సు, శ్వాసలకు శ్వాస, ప్రాణములకు ప్రాణము,
ఆత్మలకు ఆత్మవై వెలుగొందు ఓ దేవా! ప్రేమైక మూర్తీ !
నిన్ను తెలుసుకొను భాగ్యము ఇప్పుడు ఇచ్చటనే మాకు ప్రసాదింపుము.
ఓ తేజోమయమూర్తీ! తూర్పు పడమరల
ఉత్తర దక్షిణముల, ఈ విశ్వము నందంతటను అందరును
నీ దివ్య తేజస్సును గ్రహింతురు గాక!
ఓ సచ్చిదానంద స్వరూపా !
ప్రతి మానవ హృదయమునందును, నానాజాతి మధ్యమునను
శాంతి సామరస్యములను ప్రతిష్ఠింపజేయుము.
ఓ దేవా! ఇదియే మా మనః పూర్వకమైన ప్రార్థన.

లోకాస్సమస్తా స్సుఖినో భవంతు !

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఏకం సత్ విప్రా బహుధా వదంతి
ఒకే సత్యము అనేక విధములుగా బ్రహ్మజ్ఞులచే చెప్పబడినది.
- ఋగ్వేద సంహిత

# శాంతి

# SANTI


**విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక**

**స్థాపకులు : పరమపూజ్య శ్రీస్వామి ఓంకార్‌జీ మహరాజ్**

**సంపాదకులు : స్వామిని వినమ్రానంద**

VoL./ సంపుటి : **101** November / నవంబరు **-2025** No./ సంచిక : **11**


| వ.నెం. | విషయసూచిక | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రార్థన - విష్ణుపంజరస్తోత్రం | 2 |
| 2. | ధ్యానము - శంభు నటనం | 2 |
| 3. | శ్రీ ఓంకార్ ఆత్మకథ - అనువాదం : బొప్పన అరుణాదేవి | 4 |
| 4. | ఆనంద రామాయణం - పరిష్కర్త స్వామి సత్యాత్మానంద | 9 |
| 5. | ఏకజీవ వాదము - స్వామి బోధాత్మానంద | 13 |
| 6. | సర్వవేదాంత సిద్ధాంతసారసంగ్రహం<br>భగవత్పాద శ్రీ ఆది శంకరాచార్య విరచితం<br>టీకా-స్వామి బోధాత్మానంద సరస్వతి | 16 |
| 7. | దక్షిణామూర్తి స్తోత్రము - మానసోల్లాసము | 20 |
| 8. | పఞ్చదశో-ధ్యాయః | 22 |
| 9. | కార్యక్రమములు | 26 |
| 10. | విరాళములు | 27 |


**ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి / రచయితలే బాధ్యులుకాని, సంపాదకులు కారు.**

**జీవిత సభ్యత్వం రూ. 1000/- లు సాలుసరి రూ. 100/-**




# ప్రార్థన

**త్రయోదశో௨ధ్యాయః - పదమూడవ అధ్యాయం**

**విష్ణుపంజరస్తోత్రమ్ - విష్ణుపంజరస్తోత్రం**

**శ్రీభగవానువాచ - శ్రీకృష్ణభగవానుడు పలికెను.**

**శ్లో॥ నమస్తే శితికణ్ఠాయ నీలగ్రీవాయ వేధసే ।**
**నమస్తే శోచిషేయాస్తు నమస్తే ఉపవాసినే ॥13॥**

**తా॥**విషమును కంఠమున ధరించినవానికి నీలకంఠునకు బ్రహ్మకు నమస్కారము. తేజశ్శాలికి ఉపవసించువానికి నమస్కారము.

**శ్లో॥ నమస్తే మీఢుషే అస్తు నమస్తే గదినే హర! ।**
**నమస్తే విశ్వతనవే వృషాయ వృషరూపిణే ॥14॥**

**తా॥**ఆలోచించు సమర్థునకు నమస్కారము. గదాధారి హరునకు నమస్కారము. విశ్వశరీరునకు నమస్కారము. వృషరూపమును ధరించిన ధర్మునికి నమస్కారము.

**శ్లో॥ అమూర్తాయ చ దేవాయ నమస్తేస్తు పినాకినే ।**
**నమః కుబ్జాయ కూపాయ శివాయ శివరూపిణే ॥15॥**

**తా॥**ఆకారములేని దేవునకు పినాకధారికి నమస్కారము. కుబ్జునికి కూపవాసికి మంగళరూపునికి శివునకు నమస్కారము.

**శ్లో॥ నమస్తుష్టాయ తుండాయ నమస్తుష్టి తుటాయచ ।**
**నమశ్శివాయ శాన్తాయ గిరీశాయ చ తే నమః ॥16॥**

**తా॥** సంతుష్టునకు సుఖస్వరూపునకు దుష్టులను హింసించువానికి నమస్కారము. శివునకు శాంతునకు పర్వతవాసికి నమస్కారము.

**శ్లో॥ నమో హరాయ విప్రాయ నమో హరిహరాయచ ।**
**నమో ௨ఘోరాయ ఘోరాయ ఘోరాఘోర ప్రియాయచ ॥17॥**

**తా॥**హరునకు రేచకపూరక రూపునకు హరిహరస్వరూపునకు నమస్కారము. అఘోరునకు, ఘోరునకు, ఘోర అఘోర ప్రియునకు నమస్కారము.

# ధ్యానము

**పూజ్యశ్రీ శ్రీశారదాప్రియానంద మాతాజీ శంభు నటనం**

**అనంతమఖిలం జగదభంగగుణతుంగమమతం ధృతవిధుం సురసరిత్।**
**తరంగనికురుంబధృతిలంపటజటం శమనడంబరహరం భవహరం,**
**శివం దశదిగంతరవిజృంభితకరం కరలసన్మృగశిశుం పశుపతిం**
**హరం శశిధనంజయపతంగ నయనం పరచిదంబరనటం హృదిభజ**

**తా॥** ఆయన యావత్ప్రపంచాన్నీ రక్షిస్తాడు. సచ్చిదానందాలనే గుణాలని అనంతంగా కలవాడు. ఆయన మనస్సుని అధిగమించాడు. చంద్రుణ్ణి శిరస్సుపై ధరించుతాడు. ఉద్ధృతంగా లేచే గంగాతరంగాలని ఆయన గట్టిగా పట్టుకుని నిరోధించుతాడు. యముని ఆడంబరాన్ని అదుపుచేసిన వాడాయన. సంసార బంధనాన్ని త్రెంచేవాడు. మంగళస్వరూపుడు నాట్యసమయంలో పదిదిక్కులకీ విజృంభించి వ్యాపిస్తాయి ఆయన చేతులు. ఆయన చేతిలో లేడిపిల్ల ఉంటుంది. పశువుని అధిరోహిస్తాడు, జీవులను పోషిస్తాడు. హరుణ్ణి, చంద్రసూర్యాగ్ని నేత్రాలు కలవానిని, పర చిదంబర నటమూర్తిని హృదయంలో ధ్యానించు.

## దైవం కోసం పరితపించితేనే మహదానందం

సుఫీ సిద్ధాంతంలో, సన్నిహితత్వం, అసహ్యానికి దారి తీర్చుతుందనే నమ్మకం ఉంది. భక్తుడు భగవద్విరహంతో క్రుంగి కృశించి పోవడంలోని ఆనందం, ఆయన అడగ్గానే ప్రత్యక్షం కావడంలో లేదని కొందరి అభిప్రాయం. భగవంతునికై తపిస్తూ, ఆయనకై యెదురుతెన్నులు చూడ్డం, తరువాత ఆయన సాక్షాత్కరించడంలో వున్న అనన్యానందం, తృప్తీ దేనికీ సాటి కాదనేదేయీ కథ సారాంశం.

ఒకరోజు చాలా ఎండగా వుంది. కొండపైకి మేతకు వెళ్ళిన కొన్ని గొఱ్ఱెలకు సాయంకాలమయ్యేప్పటికి చాలా దాహం వేసింది. చుట్టుప్రక్కల యెక్కడైనా సెలయేరు వుందేమోనని పరికించి చూస్తే స్వచ్ఛమైన నీటితో పారుతున్న సెలయేరు అరమైలు దూరంలో కనబడింది. దాహంలో వున్న గొఱ్ఱెలెంతో ఆనందించి మంద మంద అంతా పరుగుపరుగున నీటివైపు వెళ్ళాయి. స్వచ్ఛమైన నీటిలో దిగి కడుపునిండా నీళ్ళు తాగాయి. నీటిలో యింకా లోతుగా మోకాటివరకూ దిగి తేట నీటినంతా మురికి మురికి చేశాయి. ఈ సందడిలో దాహానికై వచ్చామనే మాట మరిచిపోయి, నీళ్ళను పాడుచేశాయి.

ప్రాణానికి ప్రాణం అనుకున్న వాటిపై వున్న ప్రేమాగౌరవాలు, అవసన్నిహితం కాగానే, అభిమానం పోయి అసహ్యం కూడా వస్తుంది.

**–స్వామి రామదాసు చెప్పిన కథలు**

సత్యాన్వేషి, సత్యముగ కానవచ్చు దానిలో మిథ్యత్వమును, అసత్యమైనదిగా కానవచ్చు దానిలో సత్యత్వమును, గుర్తించు స్థితికి రావలెను.

నాగరికత దైవమును ఆరాధించుటలోనే (ధర్మాచరణ లోనే) గలదు. కాని ప్రాపంచిక వస్తుజాలమును కొలుచుటలో లేదు. ఆత్మాభ్యున్నతి కల్గించుకొనుటయే యథార్థమగు నాగరికత.

**–పూజ్యశ్రీ ఓంకార స్వామీజీ**



# శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ

**మూలం : స్వామిఓంకార్** **అనువాదం : బొప్పన అరుణాదేవి**

(గత సంచిక తరువాయి) **అధ్యాయం - 65**

## ఉత్తర భారతదేశంలో తీర్థయాత్రలు - 1960

భగవంతుని దివ్యానుగ్రహము లేదా దివ్యానుభూతి వలన నాకు ఆశ్చర్యం కలిగించే విధంగా అందమయిన తోటపల్లి కొండలను, నిర్వాణ మందిరాన్ని వదలిపెట్టి మా పీస్‌వ్యాన్‌లో దాదాపుగా ఐదువేల మైళ్ళ దూరాన్ని అధిగమించి ఎన్నో పవిత్రమయిన తీర్థక్షేత్రాలను, ఎందరో మహాత్ములను దర్శించగలిగాను.

ఉత్తర దేశంలోని వేలమంది భక్తులు సహకరించటము వలన పెద్దపెద్ద సమావేశాలను ఏర్పాటు చేసి అనేక పట్టణాలలో అద్భుతంగా, ఉత్తేజభరితంగా విశ్వశాంతి ప్రార్థనలు చేయగలిగాము. అది నిజంగా జరిగిందా లేదా కల కంటున్నామో అనిపించింది. ఒకవేళ అది కలయినా కూడా సేవ, ప్రేమ నిండిన ప్రశాంతమయిన కల అది. దానికి అన్నివిధాలయిన అనుభవాలు భౌతికమయినవి, మానసికమయినవి. అలాగే ఆధ్యాత్మికమయినవి కూడా తోడయినాయి. అది ఎంత గొప్ప సౌభాగ్యవంతమయిన కల?

డెభ్భై రెండు రోజులు నిజంగా డెభ్భై రెండు క్షణాల్లాగా గడిచిపోయాయి. నిజానికి అది కల అయినా లేదా వాస్తవమే అయినా నేను పొందిన భవ్యమయిన ఆధ్యాత్మిక అనుభవాలను మార్చలేను, ఎన్నటికి మర్చిపోలేను. పైగా ఈ ప్రయాణము వలన ఎందరో క్రొత్తభక్తులతో ఏర్పడి అవన్నీకూడా ప్రపంచ శాంతికి, వైభవానికి దారితీశాయి.

గడ్డిపరక కూడా భగవంతుని ఇచ్ఛ లేకుండా కదలలేదు. ఈశ్వరుడే ఆయన బిడ్డలకు సహాయం చేసి మమ్మల్ని కంటికి రెప్పలాగా పగలు రాత్రి కూడా కాపాడాడు. మమ్మల్ని క్షేమంగా తిరిగి మా శాంతి క్షేత్రానికి చేర్చాడు. ఎన్నో క్రొత్త ఆధ్యాత్మిక అనుభవాలను అందించాడు. అదేవిధంగా ఈ ప్రపంచానికి కూడా అందాయి.

ప్రత్యేకమయిన గౌరవం మా సుశీలా పీస్ వ్యాన్‌కి దక్కుతుంది. మమ్మల్ని ఎంతో ఓపికగా అన్ని ప్రాంతాలకి తీసుకువెళ్ళింది. ఎంతో ప్రేమగా క్షేత్రాలన్నింటికి చేర్చింది. వ్యాన్ టైర్లు అరిగిపోయి, ఋషికేశ్ నుండి ఢిల్లీ వరకు రోడ్డు మార్గంలో ఎన్నో అవరోధాలను అధిగమించి చేర్చింది. దాదాపు ఐదువేల మైళ్ళ దూరం ప్రయాణించాము. వ్యాన్‌ని నడిపిన రాజాజీకి కూడా గొప్ప గౌరవం దక్కుతుంది.

ఎందుకంటే బాగా కిక్కిరిసిపోయి ఉండే లక్నో ఢిల్లీ, కలకత్తా నగర వీధుల్లో అనుభవం లేకపోయినా జాగ్రత్తగా నడిపించాడు. మా వ్యాన్ అసలు డ్రైవర్ ఉత్తరదేశంలో జబ్బు పడటం వలన రాజాజీ వ్యాన్‌ని నడిపించవలసి వచ్చింది.

ఇంక మిగిలిన గౌరవము మా స్వామి గురువానందజీ గారికి, కుమారి జ్ఞానేశ్వరికి, మా సంగీతం టీచరుకు, ఇంకా ఇతర సభ్యులకి, మా బృందములోని పిల్లలందరికి ప్రత్యేకించి తొమ్మిది సంవత్సరముల చిన్న బాలుడు చంటి సత్యకుమార్‌కి దక్కుతుంది. ఆ బాలుడు మా మొత్తం ప్రయాణాన్ని ఆనందంగా, ఆహ్లాదంగా, సరదాగా గడిచిపోయేలా చేశాడు. అది శీతాకాలము కావటం వలన చిన్న పిల్లలను మా ప్రయాణంలో చేర్చుకోకూడదు అని నిర్ణయించుకున్నాము. ఉత్తరాదిలో చలి విపరీతంగా ఉంటుంది. కాని చంటి ముందుగానే అన్నీ సర్దుకుని ఎంతో ఉత్సాహంగా ప్రయాణానికి సిద్ధమవటం వలన అతడిని నిరాశ పరచడం ఇష్టంలేక మాతో తీసుకు వచ్చాము. చంటి 'ఓం' జెండాని మా పీస్ వ్యాన్ ముందుభాగంలో ఉంచాడు. నేను తరుచుగా ఆశ్చర్యపడుతుంటాను. ఆ అమాయకపు బాలుడు పవిత్రమయిన ఓంకారము జెండాని ఉంచటం వల్లనే మేము ఎంతో సురక్షితంగా సార్‌నాథ్‌కి, హిమాలయాలకు ప్రయాణించి తిరిగి తోటపల్లికి చేరుకోగలిగాము. చంటి మాకందరికి లీడర్‌లా ఉండి మా సంగీతం టీచర్‌తో కలిసి వయోలిన్‌పై చక్కని పాటలు పాడేవాడు. పూజ్యశ్రీ స్వామి శివానంద గారు అతని విద్వత్తును గుర్తించి 'సంగీత సుధాకర' అనే బిరుదును కూడా ఇచ్చారు.

అందువలన మా ప్రయాణం చక్కగా విజయవంతం కావటానికి ముందుగా మా పీస్‌వ్యాన్, తర్వాత సభ్యులు చివరిగా చిన్ని చంటి, కారణము. నేను స్వేచ్ఛగా, హాయిగా ఎలాంటి గౌరవము లేకుండా 'జీరో'గా ఉండటానికి ఇష్టపడతాను. నా సేవా కార్యక్రమాలను ఇంతకు ముందు కంటే నిశ్శబ్దంగా, మౌనంగా నిర్వహిస్తాను. ఈ సందేశాన్ని వ్రాయడానికి ముఖ్య కారణము తీర్థయాత్రల్లో నేను పొందిన అనుభవాలను మీతో పంచుకోవటమే. మా యాత్ర భగవంతుని దర్శించటం కోసం నిర్దేశించబడింది. పవిత్రమయిన హిమాలయాల్లో భగవంతుని దివ్యదర్శనము గంగానది ఎదురుగా హరిద్వార్‌లో కలిగింది. అలాగే అక్కడి పుణ్యక్షేత్రంలో నివసించే మహాత్ములను, యోగులను, స్వామీజీలను, అనేక మతాలను, క్రొత్తవాటికి, పాతవాటిని కూడా దర్శించుకున్నాము. మా శాంతి యాత్ర అవధులు లేని ప్రేమానురాగాలు గల పరమపూజ్య స్వామీజీ, ఉత్తేజపూరితమయిన జీవితాన్ని గడిపే సాధుపుంగవుడు, మహాత్ముడు, మమ్మల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకున్న శ్రీశ్రీశ్రీ శివానంద మహరాజ్ గారి దివ్యాశీస్సులతో చక్కగా జరిగింది. ఆయన పవిత్రమయిన హిమాలయాల్లో ఉంటారు.



ఇంకొక సాధు మహాత్ముడు, వేదాంత తత్త్వబోధకుడయిన సాధుమహనీయుడు స్వామి శాంతానందగారిని కూడా మా తీర్థయాత్రలో మేము దర్శించుకున్నాము. ఆయన ఒక కొండ గుహలో నివసించేవారు. మానవాళి పట్ల ప్రేమ మూర్తీభవించిన గొప్ప దాతృత్వం గల రక్షకుడు. మేము ఢిల్లీలోని బిర్లా ధర్మశాలలో విడిది చేసిన విషయం తెలుసుకున్న స్వామి మాకు ఆశ్చర్యం కలిగించే విధంగా మా వద్దకు వచ్చి దర్శనం ఇచ్చారు. ఆయన ప్రపంచమంతా పర్యటిస్తూ శాంతి ప్రచారం చేస్తుంటారు. భారతదేశంలోని అనేకమంది ప్రభుత్వ అధికారులు, గవర్నర్లు, ప్రెసిడెంటు మొదలైన వారందరూ స్వామీజీ సన్నిహితంగా ఉంటారు. ఆయన చాలా గొప్ప మహనీయుడు. భగవంతుని దివ్యానుభూతిని పొందినవారు, పవిత్రమయిన ఆత్మజ్ఞాని. మా పట్ల ఎంతో ప్రేమతో దివ్యాశీస్సులను కురిపించి నందుకు అనేక ధన్యవాదాలు.

మరొక తన్మయత్వం కలిగించే దివ్య క్షణము కరగ్‌పూర్‌లో ఇద్దరు పెద్దవారయిన స్వామీజీలు నాకు ఇరువైపులా కూర్చుని ఉండగా నన్ను సందేశము ఇవ్వమని కోరినప్పుడు దొరికింది. వారిద్దరు సుమారుగా డెబ్భై ఐదు సంవత్సరాల వయస్సు వారు. నేను నిజానికి వారిద్దరూ గొప్ప సందేశాన్ని ఇచ్చి ప్రజలను భగవంతుని దివ్యానుభూతిలో ముంచి తేలుస్తారని భావించాను.

భగవంతుని దివ్యానుగ్రహము, ఆశీస్సుల వలన ప్రతి స్థలములోను అది పాఠశాల అయినా, కాలేజీ అయినా, బజారులో అయినా, దేవాలయములో అయినా, ఆశ్రమం అయినా, ప్రతి సమావేశము ఎంతో వైభవంగా, విజయవంతంగా జరిగింది. భగవంతుని దివ్యమైన వైభవము వలన ప్రతి సమావేశంలో కూడా విశ్వశాంతి ప్రార్థనని వేల మంది జనంతో పదే పదే పాడించటము నాకు ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని కలగచేసింది. అది భగవంతుని దివ్యానుభూతిని అందరికి అందచేసింది. మా విశ్వశాంతి ప్రార్థన అక్కడి ప్రాంతీయ భాషల్లోకి అనువదించబడి, ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇవ్వబడింది. ఈ విధంగా విశ్వశాంతి ప్రార్థనని విస్తృతంగా ప్రచారం చేయగలిగినందుకు, ఆ శాంతి ఒక హృదయం నుండి మరొక హృదయానికి వ్యాపించి పల్లెలలో, పట్టణాలలో ప్రపంచమంతటా వ్యాప్తి చెందింది.

మరొక అద్భుతమయిన అవకాశం లభించింది. పవిత్రమయిన హిమాలయాల్లో రెండు పర్యాయాలు అలాంటి అరుదయిన అవకాశం లభించింది. అది విద్యార్థులకో, అధ్యాపకులకో లేదా గృహస్థులకో ఇచ్చిన సందేశము కాదు. సాక్షాత్తు యోగులకు, స్వామీజీలకు, మహాత్ములకు, భగవంతుని దివ్యానుభూతిని సాక్షాత్కరించుకున్న సాధు

మహాత్ములకు సాధుమాతలకు ఇచ్చిన సందేశము. ఆ విధంగా నేను నా లోపల అంతర్యామిగా కొలువైన ఈశ్వరుడికి నా ప్రార్థనలను సమర్పించుకున్నాను.

"భగవాన్! ఈ రోజు నేను మహాత్ములందరితో మాట్లాడాలని అనుకుంటున్నాను. వారందరికి సహాయపడాలనుకుంటున్నాను. వీరిలో ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని ఉంది. నేను నా ఉనికిని, దివ్యానుభూతిని అణువణువులోనూ, శరీరంలోని ప్రతి కణజాలములోనూ అనుభూతిని చెందుతున్నాను. నీవే మమ్మల్ని నడిపిస్తున్నావు.

సర్వము తెలిసిన ఈశ్వరుడే, సర్వాంతర్యామియైన పరమేశ్వరుడే ఈ వినయ పూర్వకమయిన పరికరము ద్వారా తన బిడ్డలందరికి తన దివ్యానుభూతి కలిగే విధంగా మాట్లాడించాడు. ఎంత మంచి విషయం. భగవంతుడు ఎంత ప్రేమమూర్తి, తల్లికంటే, తండ్రి కంటే కూడా ఈశ్వరుడు తన బిడ్డలను ఎంతో జాగ్రత్తగా సంరక్షిస్తుంటాడు. ఎంతో ప్రేమానురాగాలతో చూస్తుంటాడు. ఎందుకంటే భగవంతుడు అంటే ప్రేమ. ప్రేమ అంటే భగవంతుడు. రెండింటికీ భేదంలేదు. వైభవమంతా ఈశ్వరుడిదే అవుతుంది.

నలభై ఎనిమిది సంవత్సరాలకు పూర్వము నేను బాలుడిగా ఉండగా ఒంటరిగా, అందమైన ఆహ్లాదకరమైన ప్రదేశాలలో ధ్యానములో కాలము గడిపిన ప్రదేశాలన్నింటిని మళ్ళీ దర్శించటము నాకు ఎంతో మధురానుభూతిని కలిగించింది. హిమాలయాల్లో ప్రత్యేకించి స్వర్గాశ్రమంలో దివ్యమయిన జీవితాన్ని గడిపాను. పవిత్రమయిన గంగానది ఒడ్డున కూర్చుని మహోన్నతమయిన హిమగిరులను చూస్తూ ఉంటే కలిగే దివ్యానుభవాన్ని మాటల్లో వివరించి, వర్ణించి చెప్పటం ఎవరికీ సాధ్యం కాదు. నేను నిజంగానే ఈ భూమి మీద లేకుండా భగవంతుని ఒడిలో కూర్చుని ఉన్నట్లుగా అనుభూతి చెందసాగాను.

మా తీర్థయాత్ర భగవంతుని వైపుగా సాగింది. భగవంతుని లోనికి, భగవంతుని కోసం, ఆయన దివ్యమయిన ప్రేమలో మునిగి ఓలలాడినాము. అన్నివైపుల నుండి, అన్ని ప్రదేశాల నుండి పరమాత్ముడి దివ్యమయిన ప్రేమ మమ్మల్ని చుట్టుముట్టింది. భగవంతుని దివ్యానుభూతిలో జీవించటము ఎంత అదృష్టము.

మేము భగవంతునిలో ఉండిపోయాము. భగవంతుడు మాలో ఉన్నాడు. సర్వాంతర్యామి, సర్వవ్యాపకుడు అయిన ఈశ్వరుడు మమ్మల్ని చుట్టుముట్టి మా లోపలంతా నిండిపోయాడు. ఆయన దివ్యశక్తి మా అణువణువులో నిండిపోయి మా జీవితాల్లోకి ప్రతిక్షణం ఆయన కార్యాలను చేయించుకుంది. అసలు భగవంతుని కంటే వేరుగా ఒక్క క్షణమయినా, గతంలోగాని, వర్తమానంలోగాని, భవిష్యత్తులో



గాని ఉండగలమా? ఎంత అదృష్టవంతులము. ఆత్మను మేల్కొలుపుతూ ప్రతి క్షణమూ మా జీవితాలను ధన్యము చేసుకోగలిగాము. ఏ విధంగా చేతులు కదులుతున్నాయి? కళ్ళు చూడగల్గుతున్నాయి. బుద్ధి ఆలోచించగల్గుతోంది? ఈశ్వరుడి ఇచ్ఛ లేకుండా, ఉనికి లేకుండా అది సాధ్యపడుతుందా? అందువల్ల వైభవమంతా ఈశ్వరుడిదే అవుతుంది.

**ఓం...ఓం...ఓం...**

## మూడు వడపోతు పరీక్షలు

పూర్వం గ్రీకు రాజ్యంలో సోక్రటీస్ అనే గొప్ప తత్వవేత్త ఉండేవారు. ఒకరోజు ఆయన వద్దకు పరిచయమున్న ఓ పెద్దమనిషి వచ్చి ఇలా అంటున్నారు.

**పెద్ద మనిషి:** "అయ్యా సోక్రటీస్ గారూ! మీరు మీ మిత్రుడిని గురించి నే విన్న వార్త విన్నారా"?.

**సోక్రటీస్ :** ఆగండాగండి! మీరు నాకు ఏ విషయమైనా చెప్పబోయే ముందు 'మూడు వడపోతలు పరీక్షలు' పాసవ్వాలి. ఆ తరువాతనే మీరు ఏమి చెప్పినా వింటాను".

**పెద్ద మనిషి:** "ఏమిటవి?"

**సోక్రటీస్ :** "మొదటి పరీక్ష–మీరు చెప్పబోయే వార్త నిజమా? కాదా? అని నిర్ధారణ చేసుకున్నారా"?

**పెద్ద మనిషి:** "లేదు! కాని నేను విన్నాననంతే"!

**సోక్రటీస్ :** "సరే! అయితే ఆ విన్నది నిజమో కాదో మీకు నిర్ధారణగా తెలియదన్నమాట! అయితే రెండవ వడపోత పరీక్ష ఏమిటంటే–మీరు నా స్నేహితుని గురించి చెప్పబోయే విషయం మంచిదా? చెడ్డదా?"

**పెద్ద మనిషి:** "కాదు! మరోలా చెప్పాలంటే"

**సోక్రటీస్ :** "అయితే మీరు చెప్పబోయే విషయం నిజమని నిర్ధారణ కానిది, చెడ్డదీ అన్నమాట! అయితే ఇక మూడవ వడపోత పరీక్ష చూద్దాం–మీరు చెప్పే వార్త నాకు పనికి వచ్చేదా? కాదా?"

**పెద్ద మనిషి:** "నిజం చూస్తే పనికొచ్చేది కాదు"!

**సోక్రటీస్ :** "అలా అయితే మీరు చెప్పబోయే వార్త నిజం కానది, మంచిది కానిది, నాకు పనికి రానిది అయినపుడు మీరెందుకు అంత కష్టపడి నాకు చెప్పాలనుకుంటున్నారో అర్థమవటం లేదు"

అందుకే సోక్రటీస్ అంత గొప్పవారయ్యారు. గొప్ప తత్వవేత్తగా రాణించారు. కనుక మనందరం ఈ మూడు వడపోతల పరీక్షను ప్రతీసారి వేరే ఎవరి గురించైనా వార్తలు విన్నప్పుడు అనుసరిస్తే చాలా మంచిది. అందుకే మనం ఎప్పుడు చెడువిన్నా, చెడుకన్నా, చెడు ఆలోచించినా లేక చెడుపనులలో పాల్గొన్నా మన సమయాన్ని శక్తిని వృథా చేసుకున్న వారమవుతాము. **సేకరణ : యోగ చైతన్య ప్రభ**

# ఆనంద రామాయణము

(గత సంచిక తరువాయి) **పరిష్కర్త : స్వామి సత్యాత్మానంద**

## 4వ సర్గ (వృందాశాప వృత్తాంతము)

త్వం చాపి భార్యాదుఃఖార్తో వనే కపిసహాయవాన్ ।
భవ సర్వేశోరోఽపి త్వం యత్తే శిష్యౌ సమాగతౌ ॥ 108

పుణ్యశీలసుశీలౌ తౌ కపిరూపధరావుభౌ ।
అతస్తే వానరైరస్తు సంగతిర్దండకే వనే ॥ 109

వటురూపధరః శిష్యో యస్తార్క్ష్యశ్చేతి వేద్మ్యహమ్ ।
ఇత్యుక్త్వా సా తదా వృందా ప్రవివేశ హుతాశనమ్ ॥ 110

తతో జలంధరో దైత్యో నిహతో యుధి శంభునా ।
తస్మాద్రాజన్నిదానీం తౌ కుంభకర్ణదశాననౌ ॥ 111

జాతౌ సాగరమధ్యే తౌ లంకాయామధునా స్థితౌ ।
నీత్వా జనకజాం బాలాం పంచవట్యాస్తు మాతృవత్ ॥ 112

పాలయిత్వాఽథ షణ్మాసాన్ రామబాణాన్మరిష్యతి ।
రామోఽపి వాలినం హత్వా సుగ్రీవేణ సమన్వితః ॥ 113

శిలాభిః సాగరం బద్ధ్వా సీతామాదాయ యాస్యతి ।
యాత్రాయజ్ఞవిలాసాంశ్చ సప్తద్వీప ప్రరక్షణమ్ ॥ 114

కరిష్యతి దయితయా బంధుభిశ్చ యథాసుఖమ్ ।
ఇదం గోప్యం త్వయా రాజన్ కథనీయం న కుత్రచిత్ ॥ 115

శ్రీశివ ఉవాచ ।
ఇత్యుక్త్వా ముద్గలః సర్వం భావి రామస్య కౌతుకాత్ ।
చరిత్రం వర్ణయామాస యదా యద్యత్కరిష్యతి ॥ 116

తత్సర్వం నృపతిః శ్రుత్వా తుష్టః పప్రచ్ఛ తం పునః ।
పూర్వజన్మని కశ్చాహం కిం మయా సుకృతం కృతమ్ ॥ 117

తత్సర్వం వద మాం బ్రహ్మన్ యస్మాజ్జాతో హరిః సుతః ।
మమ సాక్షాద్రామచంద్రో లక్ష్మీః సీతా త్వభూత్ స్నుషా ॥ 118

ఇతి తస్య వచః శ్రుత్వా నృపమాహ పునర్మునిః ।
ముద్గల ఉవాచ ॥
ఆసీత్సహ్యాద్రివిషయే కరవీరపురే పురా ॥ 119



బ్రాహ్మణో ధర్మనిత్యశ్చిత్ ధర్మదత్త ఇతి శ్రుతః।
విష్ణువ్రతకరః సమ్యక్ విష్ణుపూజారతః సదా ॥ 120

ద్వాదశాక్షరవిద్యాయాం జపనిష్ఠోఽతిథిప్రియః ।
కదాచిత్కార్తికే మాసి హరిజాగరణాయ సః ॥ 121

రాత్ర్యాం తుర్యావశేషాయాం జగామ హరిమందిరమ్ ।
హరిపూజోపరకణాన్ ప్రగృహ్య వ్రజతా తదా ॥ 122

అనుచు అంతర్ధానము నొందెను. అంతలో జలంధరుడును, వృందను ఒకరి నొకరు హత్తుకొని, ఒకరి ముఖమును మరియొకరు చూడగా సంప్రీతుడాయెను. పిదప వృందాదేవి భర్తను జూచి మహానందమునొంది, ఆవనమున అతనితో చాలా సంవత్సరములు ఆనందించుచుండెను. ఇట్లుండగా, ఒకసారి అది దేవ మాయయని గ్రహించిన వృంద అతనిని తన భర్తరూపములో ఉన్న శ్రీవిష్ణుమూర్తిగా గ్రహించి, కోపావిష్టయై, ధిక్కార పూర్వకముగా, "ఛీ, ఛీ హరీ! ఇతరుల భార్యల శీలమును హరించిన నీ శీలము ఎందుకు? నీవు మాయావియైన ప్రత్యక్ష తాపసుడవని నేను చక్కగా తెలుసుకొంటిని. వానర రూపమున యున్న ఆ ఇద్దరు రాక్షసులు నీ మాయచే, ఏ విధముగా నీవారుగా వచ్చిరో, వారే నీ భార్యను అపహరించెదరు. జయ విజయులను వారే యీ కృత్రిమ రూపమును దాల్చిరి. నీవు సర్వేశ్వరుడైనను, వనమున కపిసహాయము గలవాడై పత్నీదుఃఖము అనుభవించెదవు. పుణ్యశీల, సుశీలురను వారిరువురు నీకు శిష్యులై, కపిరూపములనొంది యున్నందున దండకావనమున వానరులతో వసించెదవు. వటువేషమున నీవద్దనున్న శిష్యుడు గరుడుడని నాకు తెలియును," అని చెప్పి వృంద అగ్నిలో ప్రవేశించెను. అందువలన యుద్ధమందు రుద్రునిచే జలంధరుడు చంపబడెను. "ఓయీ దశరథుడా! కాబట్టి వారిద్దరు ఇప్పుడు రావణ, కుంభకర్ణులుగా పుట్టి సముద్రమధ్యమున లంకలో ఉన్నారు. వారు పంచవటిలోనుండి సీతాదేవిని అపహరించుకొనిపోయి, తల్లివలే కాపాడి, ఆరుమాసములయిన తరువాత రామబాణముచే మరణించెదరు. శ్రీరాముడు వాలిని జంపి, సుగ్రీవునితో కలసి, శిలలచే సముద్రమును బంధించి, సీతను తెచ్చుకొనును.

తేన దృష్టా సమాయాతా రాక్షసీ భీమనిఃస్వనా ।
వక్రదంష్ట్రా లలజ్జిహ్వా నినగ్నా రక్తలోచనా ॥ 123

దిగంబరా శుష్కమాంసా బింబోష్ఠీ ఘర్ఘరస్వనా ।
తాం దృష్ట్వాభయసంత్రస్తః కంపితావయవస్తదా ॥ 124

పూజోపకరణైః సర్వైః పయోభిశ్చాహనద్బలాత్ ।
సంస్మృత్య యద్ధరేర్నామ తులసీయుక్తవారిణా ॥ 125

సోఽహనద్వారిణా తస్మాత్ తత్పాపం లయమాగతమ్ ।
అథ సంస్మృత్య సా పూర్వజన్మకర్మవిపాకజామ్ ॥ 126

స్వాం దశామబ్రవీద్విప్రం దండవచ్చ ప్రణమ్య సా ।
కలహోవాచ
పూర్వకర్మవిపాకేన దశామేతాం గతాఽస్మ్యహమ్ ॥ 127

తత్కథం తు పునర్విప్ర యామ్యహం గతిముత్తమామ్ ।
ముద్గలువాచ
తాం దృష్ట్వా ప్రణతామార్తాం వదమానాం స్వకర్మ చ ॥ 128

అతీవ విస్మితో విప్రస్తదా వచనమబ్రవీత్ ।
ధర్మదత్త ఉవాచ
కేన కర్మవిపాకేన త్వం దశామీదృశీం గతా ॥ 129

కుతః ప్రాప్తా చ కింశీలా తత్సర్వం విస్తరాద్వద ।
కలహోవాచ
సౌరాష్ట్రనగరే బ్రహ్మన్ భిక్షునామాఽభవద్ద్విజః ॥ 130

తస్యాహం గృహిణీ బ్రహ్మన్ కలహాఖ్యాఽతినిష్ఠురా ।
న కదాచిన్మయా భర్తుర్వచఽసాపి శుభం కృతమ్ ॥ 131

నార్పితం తస్య మృష్టాన్నం భర్తుర్వచనభంగయా ।
పాకకాలే మయా నిత్యం యద్యచ్చాన్నం మనోరమమ్ ॥ 132

తత్తత్పూర్వం స్వయం భుక్త్వా పశ్చాద్భర్త్రే నివేదితమ్ ।
ఏకదా స పతిర్మిత్రం మమ వృత్తం న్యవేదయత్ ॥ 133

నైవ శ్రుణోతి మే పత్నీ మద్వాక్యం కిం కరోమ్యహమ్ ।
తేన శ్రుత్వా తు సకలం క్షణం సంచిత్య వై హృది ॥ 134

ఉవాచ మత్పతిం కించిద్యుక్తం తాం వై వదామ్యహమ్ ।
నిషేధోక్త్యా వదస్య త్వం గృహిణీ సా కరిష్యతి ॥ 135

తవ వాక్యేన కార్యాది యత్కించిత్తవ వాంఛితమ్ ।
తథేతి మిత్రవాక్యేన గృహమేత్య పతిర్మమ ॥ 136

మామాహ దయితే మా త్వం భోజనార్థం సమాహ్వాయ ।
మమ మిత్రం మహద్దుష్టం తత్ శ్రుత్వా స్వపతేర్వచః ॥ 137



తీర్థయాత్రలను, యజ్ఞక్రియలను, ద్వీప ప్రదక్షిణమును, ప్రియురాలితోడ, బంధువులతోడ యథాసుఖముగా చేయగలడు. ఇది రహస్యమైన సంగతి ఎచ్చటను చెప్పవలదు.”

ఓ పార్వతీ! ఇట్లు ముద్గలముని శ్రీరాముని యొక్క భవిష్యత్ వృత్తాంతమును ఎప్పుడెప్పుడు, ఎట్లెట్లు జరుగునో ఆ సంగతులనన్నింటిని వర్ణించి చెప్పెను. వాటిని విని దశరథుడు సంతసమునొంది, “మహానుభావా! పూర్వజన్మమున నేనెవడు? నేనేమి పుణ్యముజేసితిని? ఎందువలన శ్రీహరి నాకొడుకు శ్రీరాముడుగా అవతరించెను? లక్ష్మియగు సీత నా కోడలెట్లయినది,” అని ప్రశ్నించెను. అందుకు ముద్గలుడు ఇట్లు చెప్పుచున్నాడు.

## జగన్నాథుడు - చతుర్విధ మతసిద్ధాంతముల సమష్టిరూపము

పురీ దేవాలయములోనికి హైందవేతరులకు ప్రవేశము లేదని తెలిసి కొంటిమి కదా! హిందూమతమునకు చెందిన శబరులు మొదలగు అనాగరిక జాతులవారును, జైన, బౌద్ధమతములవారును కూడ ఆలయములోనికి ప్రవేశింప వచ్చును. జగన్నాథ దేవాలయము ఇంత ప్రసిద్ధి గాంచుటకు కారణము ఆ దేవాలయములోనికి ప్రవేశ నియమములు సంకుచితములు కాకపోవుటయే. దైవవిజ్ఞానము, మతసంస్కృతుల దృష్టితో చూచినచో ఒరిస్సా దేశమునందు శతాబ్దముల తరబడి బౌద్ధమతము ప్రచారములో ఉండెడిది. క్రీ.శ. 9వ శతాబ్దములో ఆదిశంకరాచార్యులు పురీ క్షేత్రమును దర్శించినప్పటికి ముందుగానే అచ్చట బౌద్ధమతము ప్రచారములో నుండెడిది. క్రీ.పూ. 2వ శతాబ్దములో ఒరిస్సా దేశమును పరిపాలించిన మహాబలశాలియగు ఖారవేలచక్రవర్తి కాలము నాటికి బహుశః జైనమతము బహళ ప్రచారములోనికి వచ్చినది. ఖారవేల చక్రవర్తి జైనమతమును బహుళప్రచారము గావించుటకు తీవ్రమైన కృషిచేసెను. అందువలన చారిత్రక దృష్టితో పరిశీలించినచో జైన బౌద్ధమతములు ఒకదానితో నొకటి పెనవేసికొని శ్రీ జగన్నాథ దేవాలయపు గర్భాలయమునందు జరుగు తమ, ఆధ్యాత్మిక కార్యక్రమములందు కూడ గట్టి చోటు చేసుకొన్నవి. అయినను శ్రీ జగన్నాథ దేవాలయములో నిత్యము జరుగు విధులు, జైన, బౌద్ధ మతములలో జైన మతము నుండి ఉద్భవించినచో, బౌద్ధమతమునుండి ఉద్భవించినచో చెప్పుటకు ఈనాటికిని వీలు చిక్కుకున్నది.

**వెంకర శ్రీహరి సుబ్రహ్మణ్య శర్మ**

# ఏకజీవ వాదము - దృష్టి-సృష్టి వాదము

**(అక్టోబరు సంచిక తరువాయి)**

**-స్వామి బోధాత్మానంద సరస్వతి**

**ప్రవచనం - 3**

పూర్వ ప్రవచనములో ఒక ప్రశ్న ఉద్భవించింది-దృష్టి-సృష్టి వాదములో మోక్షము యొక్క స్వరూపము లేదా స్వభావము ఏమిటి? ఈరకమైన ఆలోచన విధానమనేది సాధకుడికి అత్యంత ముఖ్యమైనది. ఈరకముగా ఆలోచించడం వలన జగత్ యందు ఉన్న సత్యత్వబుద్ధిని తొలగించడానికి అవకాశము ఉంటుంది. ఇది అత్యంత ముఖ్య మైనది. ఎప్పుడైనా ఎవరైనా నాకు నచ్చని విషయం చెప్పినా లేదా నాకు నచ్చనిది ఏదైనా జీవితంలో జరిగినప్పుడు ఇది స్వప్నము అని నేను అర్థం చేసుకోవాలి. మాండూక్యలో ఇది చాలాస్పష్టంగా తెలియజేసారు. అక్కడే కాదు యోగవాసిష్ఠ అష్టావక్రగీతలో కూడా వివరంగా తెలియజేసారు. వీటన్నింటిలో దృష్టి-సృష్టి వాదము లేదా ఏకజీవ వాదము ద్వారా మరియు అనేక ప్రకారాలుగా జగత్ మిథ్యా అనే విషయాన్ని స్పష్టపరచారు. ఈ హిరణ్యగర్భ యొక్క మోక్షానికి సంబంధించినంత వరకు దృష్టి-సృష్టి వాదములో, ఏకజీవ వాదములో జీవన్ముక్తి అనేదే లేదు. కేవలం విదేహ ముక్తి మాత్రమే. ఎందుకనగా ఎప్పుడైతే అతను జ్ఞానం పొందుతాడో జ్ఞానం పొందిన వెంటనే ద్వైత భ్రమ తొలగిపోతుంది. అతని స్వప్నము అంతమవుతుంది. అతని స్వప్నం అంతమైనప్పుడు మనమంతా కూడా అదృశ్యమవుతాము అందువలన దృష్టి-సృష్టి వాదములో ఏకజీవ వాదములో జీవన్ముక్తి అనేది లేదు, విదేహముక్తి మాత్రమే అది కూడా హిరణ్యగర్భ ఎప్పుడైతే ముగిస్తాడో అప్పుడు, అనగా బ్రహ్మ దేవుడి యొక్క సమయం ముగియడం, అదే అంతం. ఒకవేళ మనం హిరణ్యగర్భ నేను అని అర్థంచేసుకొని, ఆ జ్ఞానం దృఢపడితే వ్యష్టిగా జీవన్ముక్తి ఉంటుంది, విదేహముక్తి ఉంటుంది. జీవన్ముక్తి అనగా నేను బ్రహ్మ అని అర్థం చేసుకోవడమే. విదేహముక్తి అనేది మిగతా శాస్త్రాలలో ఏ విధంగా అయితే వివరించారో అదే విధంగా ఉంటుంది. కానీ మరొక ప్రశ్న సంభవించవచ్చు. నేను జీవన్ముక్తను, "కానీ నేను జీవన్ముక్తను అని ఇతరులు తెలుసు కోవాలి, అప్పుడే వాళ్ళు నాకు కొబ్బరికాయ, పూలమాల, ఫలములు అన్నీ సమర్పించు కుంటారు". దృష్టి-సృష్టి వాదములో ఏకజీవవాదములో వేరొకరు అనేది లేదని, ఇతర జీవులు లేరని మీరు అర్థం చేసుకోవాలి. ఇతరులు ఎలా తెలుసుకుంటారు నేను జీవన్ముక్తనా కాదా అనే దాని గురించిన దిగులు అవసరం లేదు. దాని గురించి మరిచిపోండి. వారియొక్క ముఖ్యఉపదేశము జీవన్ముక్తి అనేది లేదు. వ్యష్టిగా ఎప్పుడైతే నేను వాస్తవానికి హిరణ్య గర్భ అనిఅర్థం చేసుకుంటానో ఇతర వ్యక్తులు లేరు మరియు ఈ జ్ఞానాన్ని నేను పొందుతున్నాను. నేను సాక్షాత్కారం పొందాను కానీ జగత్ వెళ్ళిపోదు, జగత్ కొన సాగుతుంది. దృష్టి-సృష్టి లేదా ఏకజీవవాదములో జీవన్ముక్తిని అంగీకరించడం లేదు.



**మరొక ప్రశ్న:** తాడు యందు పామును చూసాము, తాడు జ్ఞానం లభించిన తరువాత పాము లేదు అని నేను అర్థం చేసుకుంటున్నాను. అక్కడ ఇంతకుముందు తాడు యందు పాము ఉందా?

మన సమాధానం అవును ఇంతకుముందు తాడు యందు పాము ఉన్నది.

అప్పుడు దాని యొక్క వాస్తవికత ఏమిటి?

అప్పుడు దాని యొక్క వాస్తవికత ప్రాతిభాసిక సత్తా. అది భ్రాంతితో కూడిన వాస్తవికతను కలిగి ఉంది. దానినే వేదాంతములో మనం అనిర్వచనీయము అని అంటున్నాము. మన వేదాంతులు/అద్వైతుల యొక్క ఖ్యాతి అనిర్వచనీయ ఖ్యాతి. అనగా ఈ జగత్ ఏదైతే మనము అనుభవిస్తున్నామో అది అనిర్వచనీయము. అనిర్వచనీయము అనగా మిథ్యా. ఎందుకంటే దానిని నీవు సత్యము అని నిర్వచించ లేవు. అసత్యమని నిర్వచించలేవు గనుక మిథ్యా. 'సత్యేన నిర్వక్తుం న శక్యతే, అసత్యేన నిర్వక్తుం న శక్యతే.' మీరు దానిని సత్యం అని నిర్వచించలేరు, అసత్యమని నిర్వచించలేరు, ఉభయమని నిర్వచించలేరు, ఎందుకు? సత్ మరియు అసత్ రెండూ ఒకేసారి ఏర్పడలేవు అందువలన అనిర్వచనీయము అన్నారు. అనిర్వచనీయము అనగా అది లేదు అని కాదు, దాని యొక్క నిర్వచనం సాధ్యము కాదు. బ్రహ్మ విషయము ఏమిటి? కొన్నిసార్లు వ్యక్తులు బ్రహ్మ కూడా అనిర్వచనీయమని భావిస్తారు. కానీ బ్రహ్మ అనిర్వచనీయం కాదు. 'బ్రహ్మ అవాచ్యము'. అధునాతన పరిణత వేదాంతగ్రంథాలలో అనిర్వచనీయు శబ్దమునకు అర్థం మిథ్యా అని ఉపయోగించడం జరిగింది. బ్రహ్మ అనిర్వచనీయమని చెప్పుకుంటూ వెళితే బ్రహ్మ మిథ్యా అవుతుంది. బ్రహ్మ అవాచ్యము అనగా శబ్దము యొక్క వాచ్యార్థము కాదు. అది కేవలం లక్ష్యార్థము మాత్రమే. బ్రహ్మ అవాచ్యము, మాయ అనిర్వచనీయము అనేది మనకు తెలిసి ఉండాలి. అనిర్వచనీయ సర్ప ఉత్పత్తి ఏర్పడింది. అనిర్వచనీయ సర్పమనేది సత్ కాదు, అసత్ కాదు. సదసత్ కాదు. భ్రాంతి సర్ప ఉత్పత్తి ఏర్పడింది. మీరు దీనిని అంగీకరించవలసిందే, ఎందుకనగా దీని వలననే భయము, పారి పోవడము మొ॥ సంభవిస్తున్నాయి. అక్కడ సర్పము లేదు, అది తాడు మాత్రమే అని చెప్పునప్పుడు ఏ సర్పమును ప్రతిషేధిస్తున్నారు? మీరు వాస్తవిక సర్పాన్ని ప్రతిషేధిస్తున్నారా? లేదా ప్రాతిభాసిక సర్పమును ప్రతిషేధిస్తున్నారా? అనే ప్రశ్న ఉద్భవిస్తుంది. నేను దీని గురించి ఎప్పుడూ ఆలోచించలేదు, ప్రతిషేధించడము దానిని పూర్తి చేయడము. ఆలోచించడం ఎందుకు? అవును ఎక్కువమందికి ఆలోచించడం చాలా కష్టం. కానీ ఇక్కడ మనం ఆలోచించడానికే భగవాన్ భాష్యకారులు ఆహారాన్ని ఇచ్చారు. ఆలోచన కోసం ఆహారం. మరియు భాష్యకారుల శిష్యులందరినీ చూడండి, పంచపాదికాకార-పద్మ పదాచార్యులు, బృహద్వార్తిక మరియు తైత్తిరీయవార్తికా

చార్యులు-సురేశ్వరాచార్యులు, తోటకాచార్యులు, హస్తామలకా చార్యులు. తోటకాచార్యులు ఒక రచన చేశారు, అది శృతి సార సముద్ధరణం. ఈ ఆచార్యులందరూ, అలాగే ముఖ్యంగా విద్యారణ్య స్వామీజీ, మధుసూదన సరస్వతి స్వామీజీ టీకా ద్వారా ఆనందగిరిజి, రామతీర్థుల వారు, వీరితోపాటు ఇప్పుడు ఉన్న ఆచార్యుల వరకు అందరు కూడా మనకు ఆలోచించడానికి గొప్ప ఆహారాన్ని ఇచ్చారు.

ఏ సర్పమును నేను ప్రతిషేధిస్తున్నాను? చర్చ ఎందుకు ఏదో ఒకదానిని తీసుకుంటే సరిపోతుంది కదా అని ఎవరైనా అన్నట్లయితే, సరే ప్రాతిభాసిక సర్పము లేదని నేను చెబుతున్నాను. ప్రాతిభాసిక సర్పము ఉంది అని, అనిర్వచనీయ సర్ప ఉత్పత్తి అనేది వేదాంతుల ద్వారా అంగీకరించబడింది అప్పుడే అనుభవం అనేది ఏర్పడుతుంది అలాగే చర్చ అనేది ఉంటుంది. ప్రాతిభాసిక సర్పము ఉంది కాబట్టి మీరు ప్రాతిభాసిక సర్పము లేదని చెప్పలేరు.

రెండవ దానిని తీసుకుందాము. వ్యావహారిక సర్పము లేదు అని చెబితే ఈ ఆలోచనలో దోషం ఉందని చెప్పవచ్చు. ఏమిటా దోషము? అప్రసక్త ప్రతిషేధ దోషము అనగా వస్తువనేది లేదు, నేను దాని గురించి ఎప్పుడు ఆలోచించలేదు కానీ దానిని ప్రతిషేధించడాన్ని అప్రసక్త ప్రతిషేధము అంటారు. లేని దానిని ప్రతిషేధించడమును అప్రసక్త ప్రతిషేధ దోషము అంటారు. ఒకవేళ వ్యావహారిక సర్పమనేది లేకపోతే, వ్యావహారిక సర్పమును నీవు ప్రతిషేధించినచో అది అప్రసక్త ప్రతిషేధ దోషము అవుతుంది. ఒకవేళ ఎవరైనా నాకు ఈ గదిలో పులి లేదు, సింహం లేదు అని చెప్పినారనుకోండి ఆ వ్యక్తివైపు చూసి ఈ వ్యక్తి ఏదో తేడాగా ఉన్నట్టున్నాడు అని ఇలా చెప్పవలసిన అవసరమే లేదు అనుకుంటాను. ఇక్కడ పులి లేదు, సింహం లేదు అని ప్రతిఒక్కరికి తెలుసు. ప్రాతిభాసిక సర్ప నిషేధము చేయవలసిన అవసరము లేదు, ఎందుకంటే అది ఉంది గనుక, వ్యావహారిక సర్ప నిషేధము చేయలేము ఎందుకంటే అది లేదు కనుక.

ప్రశ్న ఏమిటంటే ఏ సర్పము ప్రతిషేధించబడుతుంది? ఒకవేళ ఈ ప్రశ్నకు సమాధానం నాకు తెలిసినట్లయితే అదే సమాధానం జగత్‌కు కూడా వర్తిస్తుంది. ఏ ప్రపంచాన్ని మనం ప్రతిషేధిస్తున్నాము? వ్యావహారిక ప్రపంచాన్ని ప్రతిషేధిస్తున్నామా? వ్యావహారిక ప్రపంచం ఉంది అని అద్వైత వేదాంతం కూడా అంగీకరిస్తుంది. కాబట్టి దానిని ప్రతిషేధించలేము. ప్రాతిభాసిక జగత్‌ను ప్రతిషేధిస్తున్నాము అనుకుంటే అది లేనే లేదు. లేని దానిని ప్రతిషేధించలేము. ఈ ప్రశ్నకు సమాధానం తరువాతి ప్రవచనములో తెలుసుకుందాము.



# సర్వ వేదాంత సిద్ధాంత సారసంగ్రహం

॥ఓం॥

**సర్వ వేదాన్తసిద్ధాన్తసారసఙ్గ్రహః**

**శ్రీమత్పూజ్యభగవత్పాదశఙ్కరాచార్యవిచరితః**

**శఙ్కరప్రసాదినీ టీకా సహితః (పూజ్యశ్రీ బోధాత్మానంద సరస్వతి స్వామి)**

అస్య గ్రన్థస్య విషయః కః ఉచ్యతే

ఈ గ్రంథము యొక్క విషయము ఏమిటి? తెలియజేస్తున్నారు.

**విషయః శుద్ధచైతన్యం జీవబ్రహ్మైక్యలక్షణమ్।**
**యత్రైవ దృశ్యతే సర్వవేదాన్తానాం సమన్వయః ॥9॥**

ఎక్కడైతే సర్వ వేదాంతాల యొక్క తాత్పర్యము జీవుడు మరియు బ్రహ్మ ఒకటిగా కలిగిన లక్షణం శుద్ధచైతన్యం అని తెలియజేస్తారో అదే విషయము.

**యత్ర యస్మిన్ సర్వవేదాన్తానాం సర్వేషాంవేదాన్తానాముపనిషన్మన్త్రాణాం సమన్వయస్తాత్పర్యం షడ్విధలిఙ్గైః**

**"ఉపక్రమోపసంహారావభ్యాసోఽపూర్వతా ఫలమ్।**
**అర్థవాదోపపత్తీ చ లిఙ్గం తాత్పర్యనిర్ణయే॥"**

**ఇత్యాదినా దృశ్యతే జ్ఞాయతే తజ్జీవబ్రహ్మైక్యలక్షణం శుద్ధచైతన్యం నిర్గుణం బ్రహ్మాహమస్మీత్యేవ విషయః॥**

అన్ని వేదాంత గ్రంథాల యొక్క తాత్పర్యము ఉపనిషత్తు మంత్రాలయొక్క తాత్పర్యము షడ్విధలింగముల ద్వారా నిర్ణయించబడుతుంది.

**షడ్విధలింగములు: ఉపక్రమ**-ఉపసంహారము: గ్రంథము ప్రారంభములో ఏ ప్రతిపాదనము చేస్తున్నామో అదే ప్రతిపాదనముతో గ్రంధ సమాప్తి చేయబడుతుంది.

**అభ్యాసము:** ముఖ్య విషయాన్ని పలుమార్లు తెలియజేయడము.

**అపూర్వత:** మరే ప్రమాణము ద్వారా నిరూపించబడనిది.

**ఫలము:** ఫలితము **అర్థవాదము:** స్తుతి

**ఉపపత్తి:** యుక్తి - ఈ ఆరింటిద్వారా వేదాంత గ్రంథము ఉపనిషత్తుల యొక్క తాత్పర్యము నిర్ణయించబడుతుంది.

వీటి ద్వారా తెలియబడిన ఆ జీవుడు-బ్రహ్మ ఒకటే అనే లక్షణమును కలిగిన శుద్ధచైతన్యం నిర్గుణబ్రహ్మ నేను అనేది విషయము.

న తు విధినిషేధాత్మకో ధర్మో న త్వమ్పదవాచ్యమాత్ర-జీవో న తత్పదవాచ్యమాత్ర-సగుణబ్రహ్మ పరన్తు లక్షణయా తయోరైక్యమ్। యే యే గ్రన్థా వేదాన్తవిద్యా ప్రతిపాదన పరాస్తేషాం విషయః "సర్వం ఖల్విదం బ్రహ్మ", "అహం బ్రహ్మాస్మి" ఇతి, సర్వాత్మ భావ ఇత్యర్థః॥ "ఇదం బ్రహ్మేదం క్షత్రమిమే లోకాఇమేదేవా ఇమే వేదా ఇమాని భూతానీదం సర్వం యదయమాత్మా" ఇత్యాది శ్రుతేః॥

విధి నిషేధాత్మక ధర్మము ద్వారానో, 'త్వం' పద వాచ్యార్థము అయిన కేవలం జీవ ప్రతిపాదనము ద్వారానో, తత్పద వాచ్యార్థము అయిన కేవల సగుణ బ్రహ్మ ప్రతిపాదనము ద్వారానో, గ్రంథముయొక్క తాత్పర్యము నిర్ణయించబడదు. రెండింటి ఐక్యమును తెలియజేసే లక్షణము ద్వారా తాత్పర్యము నిర్ణయించబడుతుంది. ఏ ఏ గ్రంథాలు వేదాంత విద్యను ప్రతిపాదనం చేస్తున్నాయో వాటియొక్క విషయము "ఇదంతా బ్రహ్మయే", "నేను బ్రహ్మ అయిఉన్నాను" ఇది సర్వాత్మభావము అని అర్థం."ఈ బ్రాహ్మణులు, క్షత్రియులు, లోకాలు (కర్మఫలం), దేవతలు, వేదాలు, జీవులు ఈ సర్వము ఏదైతే ఉందో ఇదంతా ఆత్మ" అని శ్రుతులు తెలియజేస్తున్నాయి.

సమ్ప్రతి సమ్బన్ధః కథ్యతే । ఏతదైక్యప్రమేయస్యేతి

ఇప్పుడు సంబంధమును తెలియజేస్తున్నారు. ఏకదైక్యప్రమేయస్య

ఏకదైక్యప్రమేయస్య ప్రమాణస్యాపి చ శ్రుతేః ।
సమ్బన్ధః కథ్యతే సద్భిర్బోధ్యబోధలక్షణః ॥10॥

సద్భిః సత్పురుషైర్విద్వద్భిర్మనీషిభిః ప్రమాణకుశలైర్జీవబ్రహ్మైక్యప్రమేయస్య శ్రుతేర్వేదాన్తప్రమాణస్యాపి చ

బోధ్య బోధకలక్షణః ప్రతిపాద్యప్రతిపాదకలక్షణః సమ్బన్ధఃకథ్యతే। ఏతజ్జీవబ్రహ్మణో రైక్యం వేదాన్తైరేవ ప్రకాశితం నాన్యత్రేత్యర్థః

జీవబ్రహ్మ ఐక్యము అయిన ప్రమేయము మరియు శృతి ప్రమాణముల మధ్య సంబంధం లేదా బోధ్య బోధక లక్షణము సంబంధం అని మాహాత్ములు, విద్వాంసులు, విచారణ (ఈక్షణము) చేసేవారు మరియు అన్ని శాస్త్రాలయందు ప్రావీణ్యం ఉన్నవారి ద్వారా తెలియజేయబడింది. బోధ్యము అనగా ఉపదేశము మరియు బోధకము అనగా గ్రంథము. ఈ రెండింటి మధ్య ఉన్నదే సంబంధం. ప్రతిపాద్యము అనగా వ్యక్తము కాబడినటువంటిది. ప్రదిపాదకము అనగా వ్యక్తము చేసేవారు ఈ రెండింటి మధ్య ఉన్నదే సంబంధము. జీవుడు బ్రహ్మ ఒకటే అనే ఈ విషయాన్ని కేవలం వేదాంతము మాత్రమే తెలియజేస్తుంది. మరే ఇతర శాస్త్రము తెలియజేయదు.

ప్రయోజనముచ్యతే బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానమితి–

ప్రయోజనమును తెలియజేస్తున్నారు బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానం

బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానం సన్తః ప్రాహుః ప్రయోజనమ్।
యేన నిఃశేషసంసారబన్ధాత్సద్యః ప్రముచ్యతే ॥11॥

దేనిద్వారా అయితే సంసారము పూర్తిగా తొలగిపోయి ముక్తి లభిస్తుందో ఆ బ్రహ్మ, ఆత్మల ఐక్య విజ్ఞానమే ప్రయోజనము అని సత్పురుషులు వివరించారు.

సర్వేషాం వేదాన్తానాం ప్రయోజనం బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానం బ్రహ్మాత్మనోరేకత్వ



విజ్ఞానమియం శుక్తిర్నేదం రజతమితి రీత్యా బాధసామానాధికరణ్యేన, అయం ఘటాకాశ ఏవ మహాకాశ ఇతి రీత్యా ముఖ్యసామానాధికరణ్యేన వా।

బాధసామానాధికరణ్యము ద్వారా లేదా ముఖ్య సామానాధికరణ్యము ద్వారా సర్వ వేదాంత శాస్త్రాల యొక్క ప్రయోజనం బ్రహ్మ మరియు ఆత్మల యొక్క ఐక్యమును తెలియజేయడమే. బా.సా: ఇది శుక్తి (ఆల్చిప్ప), రజతం (వెండి) కాదు. ము.సా: ఈ ఘటాకాశమే మహాకాశము.

**సామానాధికరణ్యం:** సామానాధికరణ్యం: 1. భిన్నప్రవృత్తినిమిత్తానాం ఏకవిభక్తికానాం శబ్దానాం ఏకస్మిన్నర్థే ప్రవృత్తిః.

భిన్న ప్రవత్తులను నిమిత్తముగా కలిగి ఉండి, ఒకే విభక్తి కలిగి ఉన్న శబ్దాలు మరియు వాటి యొక్క ప్రవృత్తి ఒకే అర్థంలో ఉండడం సామానాధికరణ్యం.

ప్రవృత్తి నిమిత్తములు :1.జాతి 2.గుణము 3.క్రియ 4.రూఢి 5. సంబంధము

**జాతి:–**ఒకే కోవకుచెందిన సమూహమే జాతి. ఉదా:మనుష్య జాతి, పశుజాతి.

**గుణము:–**ద్రవ్యమును ఆశ్రయముగా చేసుకొని ఉన్నదే గుణము. ఉదా: రంగు, రూపము.

**క్రియ:–..............................**

**రూఢి:–**ప్రసిద్ధమైనది. ఉదా : లంబోదరుడు అనగానే వినాయకుడు అని అర్థమవుతుంది.

**సంబంధము:–**రెండు వస్తువులకు కానీ ఇద్దరు వ్యక్తులకు మధ్య ఉండేదే సంబంధం. ఉదా:రామలక్ష్మణులు

సామానాధికరణ్యములు నాలుగు: 1. ముఖ్య సామానాధికరణ్యము 2. బాధ సామానాధికరణ్యము 3. విశేషణ విశేష్య సామానాధికరణ్యము 4. అధ్యాస సామానాధికరణ్యము.

**ఉదా :** "శుక్లః పటః" తెల్ల వస్త్రం. తెలుపు మరియు వస్త్రం రెండూ సమాన అధికరణంలో ఉన్నాయి. ఎందుకనగా ఈ రెండు వేరు వేరు ప్రవృత్తి నిమిత్తములను కలిగిఉన్నాయి. ఒకటి గుణమును ప్రవృత్తి నిమిత్తముగా కలిగి ఉంది అదే శుక్లత్వము, మరొకటి ద్రవ్యమును ప్రవృత్తి నిమిత్తముగా కలిగిఉంది అది పటత్వము. ఒకే విభక్తిని కలిగి ఉన్నాయి. ఒకదాని నుండి మరొకటి వేరు చేయడానికి అవకాశం లేదు.

**బాధసామానాధికరణ్యం :** భిన్న సత్తాగల రెండింటి మధ్య వాస్తవంలో ఏకత్వాన్ని సూచించేందుకు, ఒకే విధమైన విభక్తిలో ఉండే పదాల సంబంధమే బాధ సామానాద ధికరణ్యం. ఉదా: జగత్–బ్రహ్మ ఐక్యం (ఇక్కడ జగత్ మిథ్యా, బ్రహ్మ సత్యం)

**ముఖ్యసామానాధికరణ్యం :** ఒకే సత్తా గల ఒకే స్వరూపం గల, వాస్తవంగా భేదం లేని పదాల మధ్య వాక్యంలో వచ్చే ఏకత్వ సూచననే ముఖ్య సామానాధికరణ్యం. (జీవ బ్రహ్మ ఐక్యం, జీవుడు మరియు బ్రహ్మ ఒక్కటే)

**యేన విజ్ఞానేన జీవో నిఃశేషసంసారబన్ధాద్బన్ధనాత్మాకకర్మాదివిలాసేన సహ సంసారబన్ధాదవిద్యాదోషాత్సద్యఃప్రముచ్యతే యుగపదేవ జ్ఞానోదయాదజ్ఞాననివృత్తిర్న తు క్రమేణ।**

ఏ జ్ఞానము ద్వారా బంధనములైన కామము, కర్మ మొదలైనవాటితో సహా సంసార బంధనము అయిన అవిద్యా దోషము నుండి పూర్తిగా వెంటనే ముక్తి లభిస్తుందో ఆ జ్ఞానమే ప్రయోజనం. జ్ఞానము లభించడం అజ్ఞాన నివృత్తి రెండూ ఒకేసారి జరుగుతున్నాయి. అంతేకాని మొదట జ్ఞానము లభించి తరువాత అజ్ఞాన నివృత్తి అనే క్రమములో జరగడం లేదు.

**"విముక్తశ్చ విముచ్యత" ఇతి శృతేః। తజ్జీవబ్రహ్మణోరభేదజ్ఞానమేవ ప్రయోజనమితి సన్తో విద్వాంసః ప్రాహుః।" తరతి శోకమాత్మవిత్", "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" ఇత్యాది శృత్యా విచారవిధేః ఫలం జ్ఞానద్వారా ముక్తిరితి।**

"ముక్తుడై ఉన్నవాడే ముక్తుడగును" అని శృతి తెలియజేస్తుంది. సత్పురుషులు విద్వాంసులు జీవుడికి బ్రహ్మకు గల అభేద జ్ఞానము ఏది అయితే ఉందో అదే ప్రయోజనం అని తెలిపారు. "ఆత్మను తెలుసుకున్నవారు శోకమును తరిస్తారు" అనగా శోకము మిథ్యా అని అర్థం చేసుకోవడం. "బ్రహ్మను తెలుసుకున్నవారు బ్రహ్మ మాత్రమే" మొదలైన శృతుల ద్వారా విచారణ చేసినప్పుడు ఫలము రూపములో లభించిన జ్ఞానము ద్వారా ముక్తి లభిస్తుంది.

**కిఞ్చ తదితరంగా ప్రయోజనం సమ్ప్రవృత్తేః కారణం ఫలలక్షణమ్ ।**
**ప్రయోజనమనుద్దిశ్య న మన్దోఽపి ప్రవర్తతే ॥12॥**

ఫలమునే లక్షణముగా కలిగిన ప్రయోజనము ఉత్తమ ప్రవృత్తికి కారణం, ప్రయోజనం లేకుండా ఏమీ తెలియనివారు కూడా ఏ పనీ చేయరు.

**ఫలలక్షణం ఫలం లక్షణం యస్య తత్ఫలలక్షణం ప్రయోజనమ్,**

**సమ్ప్రవృత్తేః సమ్యక్ప్రవృత్తేః కారణం నిమిత్తం హేతుః । యస్మాదేవం తస్మాత్ప్రయోజన మనుద్దిశ్య న మన్దోఽపి ప్రవర్తత ఇత్యర్థః। కైముతికన్యాయేన వివేకినః ప్రవృత్తిః ప్రయోజనమనుద్దిశ్య నైవ భవతి కదాచిదిత్యర్థః।**

ఫలలక్షణం అనగా ఫలమునే లక్షణముగా కలిగినది, అదే ప్రయోజనం. సంప్రవృత్తేః అనగా మంచి పనిని ప్రారంభించడానికి కారణం, నిమిత్తం, హేతువు. ప్రయోజనం లేకుండా తెలివిలేనివాడు కూడా ఏ పనీ చేయడు అనే కైముతిక న్యాయము ద్వారా ప్రయోజనము లేకుండా వివేకియందు ప్రవృత్తి ఎప్పటికీ ఏర్పడదు.

**(సశేషం)**



**దక్షిణామూర్తి స్తోత్రం**

(గత సంచిక తరువాయి) **మానసోల్లాసం**

రచన: దక్షిణామూర్తి స్తోత్రం - భగవత్పాదులు శ్రీ ఆది శంకరాచార్యులు
మానసోల్లాసము-శ్రీ సురేశ్వరాచార్యులు, టీకా - శ్రీ రామతీర్థగారు,
ఆంగ్ల మూలం - పూజ్య స్వామి బోధాత్మానంద గారు.

**జానీయాత్ తత్కథం జీవః కిం తజ్ఞానస్య సాధనం ।**
**జ్ఞానాత్తస్య ఫలం కిం స్యాదేకత్వం చ కథం భవేత్ ॥6॥**

తత్=అస్తిత్వము ప్రకాశత్వమునకు చెందిన సర్వాత్మత్వము, కథం=ఏవిధంగా, జీవః=జీవుడు, జానీయాత్=తెలుసుకుంటాడు, తత్ జ్ఞానస్య=ఆ జ్ఞానము యొక్క, సాధనం=సాధనము, కిం=ఏమిటి? జ్ఞానాత్=జ్ఞానము వలన, తస్య=జ్ఞానముయొక్క, ఫలం=ఫలితము, కిం స్యాత్=ఏమిటి?, ఏకత్వం=జీవేశ్వరుల యొక్క ఏకత్వం/తాదాత్మ్యం, చ=మరియు, కథం భవేత్=ఏవిధంగా ఉంటుంది.

1.అస్తిత్వము ప్రకాశత్వమునకు చెందిన సర్వాత్మత్వమును జీవుడు ఎలా తెలుసుకుంటాడు? 2.ఈ సర్వాత్మత్వమును తెలుసుకోవడానికి సాధనము ఏమిటి? 3.ఈ జ్ఞానము యొక్క ఫలము ఏమిటి? 4.ఏకత్వము ఎలా సాధ్యమవుతుంది?

ఈశ్వరత్వమనేది సత్తా, స్ఫురణము ద్వారా ఏర్పడుతుంది. జీవత్వము అవిద్యా ఉపాధి అంతఃకరణము ద్వారా ఏర్పడుతుంది. సువర్ణము వలె వాస్తవానికి ఈశ్వరుడు సర్వాత్ముడు. జీవుడు కూడా తత్త్వ దృష్ట్యా సర్వాత్మ, కానీ ఉపాధి వలన అల్పముగా వ్యాపించి ఉన్నాడని, అల్పజ్ఞుడని భావిస్తున్నాడు. తత్త్వము దృష్టిలో ఇవన్నీ ఎలా తెలుస్తాయి.

ఈ సర్వాత్మత్వమును తెలుసుకోవడానికి సాధనము ఏమిటి? సాధనము అనగా ప్రమాణము, ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి వీటిలో ఏ సాధనమును లేదా ప్రమాణమును ఉపయోగించి జ్ఞానమును తెలుసుకుంటాడు? ప్రత్యక్షము అయితే చక్షురింద్రియము ద్వారా తెలుసుకుంటాడా? శ్రోత్ర ఇంద్రియము ద్వారా నా? లేదా స్పర్శేంద్రియము ద్వారా నా? అనుమానము అయితే హేతువు ఏమిటి? శబ్ద ప్రమాణము అయితే ఏ వాక్యము తెలియజేస్తుంది?

ఈ జ్ఞానము యొక్క ఫలము ఏమిటి? స్వర్గలోకాన్ని పొందుతామా, మహాత్ పుణ్యాన్ని పొందుతామా, గొప్ప సుఖాన్ని పొందుతామా? (ఆత్యంతిక దుఃఖ నివృత్తిని పరమానంద ప్రాప్తిని పొందుతాము). స్వర్గములాగా ప్రయత్నము చేస్తే పొందుతామా? (అప్రాప్తస్య ప్రాప్తిః)? లేదంటే నా మేడలో ఉన్న గొలుసును పొందినట్లుగా అప్రయత్న పూర్వకముగా పొందుతామా (ప్రాప్తస్య ప్రాప్తిః)?

అస్తిత్వము, ప్రకాశత్వము ఈశ్వరుడికి సంబంధించినవి అయితే నేను జీవుడిని

కాబట్టి అస్తిత్వము, ప్రకాశత్వము నాకు సంబంధించినవి కాదు అలాంటప్పుడు నేనెలా అస్తిత్వము ప్రకాశత్వములో భాగమవుతాను? నేను బ్రహ్మను ఎలా అవుతాను?

**పూర్వపక్షము:** స్వభావము విరుద్ధము కనుక జీవుడు ఈశ్వరుడికి మధ్యలో ఏకత్వ మనేది గౌణము. ఒకవేళ స్తుతి చేస్తున్నారు లేదా ఉపాసన చేస్తున్నారు అంటే అది గౌణ తాదాత్మ్యము. విరోధము కేవలం ఆభాసం వాస్తవానికి అది ముఖ్య తాదాత్మ్యం.

**పూర్వ మీమాంసం ప్రకారం** – భేదమును భేద సహిష్ణు అభేద తాదాత్మ్యముగా చెబుతారు.

**ఉత్తర మీమాంసం ప్రకారం** – "తత్ సత్తా అతిరిక్త సత్తా అభావః" తాడు సత్తా కంటే వేరుగా మరొక సత్తా అనేదిలేదు. తాడు యందు చూస్తున్న సర్పములో మరొక సత్తా అనేది లేదు ఆ విరోధం కేవలం ఆభాసం. **(సశేషం)**

## పరమార్ధ వినోదములు

ధర్మరాజులవారశ్వమేధయాగము చేయునపుడు కృష్ణార్జునలిరువురు నశ్వ సంరక్షార్థమై వెంటఁజనిరి, ఇట్లాయశ్వము దేశదేశముల దిరుగుచు మయూరధ్వజ మహారాజు దేశమునకు బోయినప్పుడారాజు దానింబట్టుకొనెను. అప్పుడు మహా శూరుండగు అర్జునుడు వానిపై ఆగ్రహమున బాణవర్షమును గురిపంఇచ మయూరధ్వజుడు నిమిష మాత్రమున వాటినన్నిటిని ద్రుంచి యొక్క బాణంబున నర్జునుని మూర్ఛిల్లజేసెను. అప్పుడు భువనైక రక్షకుండగు శ్రీకృష్ణుడు చక్రమును గిరగిరఁద్రిప్పుచు నారాజుపై సింహమువలె నురకబోవుచుండగా మయూరధ్వజ మహారాజు. "కృష్ణా! శాంతిల్లుము. నేనెవండనైనది గుర్తించకుంటివి. ఇదిగో దీనిని గైకొను" మని యొక్కబాణము గొట్టగా నాదేవదేవుడు సహితము నేలపై బడెను. కొంత తడవైన పిమ్మట నర్జునుడు మూర్ఛనుండి లేచి తన యపజయమునకు మిక్కిలి చింతిల్లి యాగ్రహముతో పండ్లు పటపట గొరుకుచు గాండీవమును జేబూని మయూరధ్వజుని కొఱకిటునటు చూచుచుండ పరమాత్మ స్వరూపుండగు శ్రీకృష్ణభగవానులు "ఓ యర్జునా, ఏల యింట యాగ్రహము? నీవు మయూరధ్వజుని జయింపజాలవు. కౌరవుల నోడించినట్లనుకొంటివేమో? నీ గాండీవ మాతనిపై నిష్ప్రయోజనము సుమా, శాంతిలు"మనెను, అప్పుడర్జునుడు మిగుల నాశ్చర్యము జెంది "నా గాండీవము నిష్ప్రయోజనమైనచో నీ చక్రముయొక్క సామర్థ్య మేమాయెను?" అని మందహాసము చేసెను. అందుకు శ్రీకృష్ణస్వామి "అర్జునా, మయూర ధ్వజుడు నా ప్రియభక్తుడు, అట్టి భక్తునిపై నాచక్రము పోజాలదు. నేను భక్తవత్సలుండ ననుమాట మరచితివా? భక్తుల యభీష్టమును నెఱవేర్చుటయే నా పనిసుమా! లేకున్న ముల్లోకములు కలసివచ్చి నను నా యాగ్రహజ్వాలకు భస్మీపటలము గావా?" యని చెప్పెను. **–శ్రీ వైశాశ్రమము**



# భోజనమునకు ముందు ప్రార్థన
## (పఞ్చదశోఽధ్యాయః)

**శ్రీభగవానువాచ–**

ఊర్ధ్వమూలమధఃశాఖమశ్వత్థం ప్రాహురవ్యయమ్ ।
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥౧॥

అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖా గుణప్రవృద్ధా విషయప్రవాలాః ।
అధశ్చ మూలాన్యనుసన్తతాని కర్మానుబన్ధీని మనుష్యలోకే ॥౨॥

న రూపమస్యేహ తథోపలభ్యతే నాన్తో న చాదిర్న చ సమ్ప్రతిష్ఠా ।
అశ్వత్థమేనం సువిరూఢమూలమసఙ్గశస్త్రేణ ధృఢేన ఛిత్త్వా ॥౩॥

తతః పదం తత్పరిమార్గితవ్యం యస్మిన్గతా న నివర్తన్తి భూయః ।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥౪॥

నిర్మానమోహా జితసఙ్గదోషా అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః ।
ద్వన్ద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైర్గచ్ఛన్త్యమూఢాః పదమవ్యయం తత్ ॥౫॥

న తద్భాసయతే సూర్యో న శశాఙ్కో న పావకః ।
యద్గత్వా న నివర్తన్తే తద్ధామ పరమం మమ ॥౬॥

మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః ।
మనఃషష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ॥౭॥

శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః ।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్ ॥౮॥

శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ ।
అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే ॥౯॥

ఉత్క్రామన్తం స్థితం వాపి భుఞ్జానం వా గుణాన్వితమ్ ।
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥౧౦॥

యతన్తో యోగినశ్చైనం పశ్యన్త్యాత్మన్యవస్థితమ్ ।
యతన్తోఽప్యకృతాత్మానో నైనం పశ్యన్త్యచేతసః ॥౧౧॥

యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్ ।
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్ ॥౧౨॥

గామావిశ్య చ భూతాని ధారయామ్యహమోజసా ।
పుష్ణామి చౌషధీః సర్వాః సోమో భూత్వా రసాత్మకః ॥౧౩॥

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః।
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥౧౪॥

సర్వస్య చాహం హృది సంనివిష్టో మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ ।
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥౧౫॥

ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఎవ చ ।
క్షరః సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ॥౧౬॥

ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః ।
యో లోకత్రయమావిశ్వ బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥౧౭॥

యస్మాత్క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః ।
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ॥౧౮॥

యో మామేవమసంమూఢో జానాతి పురుషోత్తమమ్ ।
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత ॥౧౯॥

ఇతి గుహ్యతమం శాస్త్రమిదముక్తం మయానఘ ।
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్స్యాత్కృతకృత్యశ్చ భారత ॥౨౦॥

సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥౨౧॥

నిత్యానందకరీ వరాభయకరీ సౌందర్య రత్నాకరీ
నిర్ధూతాఖిల ఘోర పావనకరీ కాశీపురాధీశ్వరి
ప్రాలేయాచల వంశ పావనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్న పూర్ణేశ్వరీ

అన్నపూర్ణే సదాపూర్ణే శంకర-ప్రాణవల్లభే
జ్ఞాన-వైరాగ్య-సిద్ధ్యర్థం భిక్షాం దేహి చ పార్వతీ
మాతా చ పార్వతీదేవీ పితాదేవో మహేశ్వరః
బాంధవాః శివభక్తాశ్చ స్వదేశో భువనత్రయం



## బృహదారణ్యక ఉపనిషద్ భాష్యం మరియు టీకా (1.4.7)

## నేను సంసారి కాదు అసంసారి

### భాష్యము: భగదవత్పాదులు శ్రీ ఆది శంకరాచార్యులు

**టీకా: ఆనంద్ గిరి జి, బ్ర. పూర్ణచైతన్య**

"స ఏష ఇహ ప్రవిష్టః (బృహదారణ్యక 1.4.7) "అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి", "తత్ సృష్ట్వా తదేవానుప్రావిశత్ (తైత్తిరీయ ఉపనిషద్) ఈ శృతులన్నీ పరమాత్మ జగత్‌ను సృష్టించి అందులో ప్రవేశించాడు లేదా ప్రవేశం చేసి సృష్టి చేసాడు అని తెలియజేస్తున్నాయి. అనగా సృష్టి పరమాత్మనే, ప్రవేశించింది పరమాత్మనే. ఉన్నది కేవలం పరమాత్మనే అనగా నేనే అయి ఉన్నాను.

**సందేహం:** పరమాత్మ శరీరమును సృష్టించి శరీరములో ప్రవేశించినట్లయితే, శరీరములో లేదా జీవుడిలో సుఖ దుఃఖాలు ఉన్నాయి కావున పరమాత్మలో కూడా సుఖ దుఃఖాలు ఉంటాయి. జీవుడు సంసారి అయినట్లుగా పరమాత్మ కూడా సంసారి?

**సమాధానం:** ఎవరైతే ఆకలి, దప్పిక, దుఃఖం, భ్రాంతి, వృద్ధాప్యం, మృత్యువు మొదలైన వాటిని అతిక్రమిస్తారో వారే పరమాత్మ. (బృ.ఉ: 3.5.1) శృతి చెబుతోంది.

**సమాధానం:** సూర్యుడు అన్నింటినీ ప్రకాశిస్తున్నాడు. మంచి వస్తువులను, చెడు వస్తువులను, మంచి వ్యక్తులను చెడు వ్యక్తులను, మంచి ప్రదేశాన్ని, చెడు ప్రదేశాన్ని, మంచి కాలాన్ని, చెడుకాలాన్ని అన్నింటినీ ప్రకాశిస్తున్నాడు. కానీ అవేవైనా సూర్యుడిలో ఉన్నాయా? అవేవైనా సూర్యుడిని ప్రభావితం చేస్తున్నాయా? లేదు. "న లిప్యతే లోక దుఃఖేన బాహ్యః" అని కఠోపనిషద్‌లో వివరించారు. అదే విధంగా పరమాత్మ కూడా సుఖ దుఃఖాలను ప్రకాశిస్తున్నాడు కానీ పరమాత్మలో సుఖ దుఃఖాలు లేవు, అలాగే పరమాత్మ సుఖ దుఃఖాలకు ప్రభావితం చెందడంలేదు. అందువలన పరమాత్మ సంసారి కాదు.

**సందేహం:** నీవు శృతి ద్వారా పరమాత్మ అసంసారి అని చెబుతున్నావు. కానీ అది ప్రత్యక్ష ప్రమాణమునకు విరుద్ధము. నేను సంసారి అనేది ప్రత్యక్ష అనుభవము. నాలో పరమాత్మ ప్రవేశించాడు అంటే నేను సంసారిఅయితే పరమాత్మకూడా సంసారి.

**సమాధానం:** ప్రత్యక్ష ప్రమాణం ఉపాధులను (బుద్ధి, అంతఃకరణ) ఆధారంగా చేసుకొని ఉన్నటువంటిది. ప్రత్యక్ష ప్రమాణము యొక్క విషయము అనాత్మ. శృతి ప్రామాణము యొక్క విషయము ఆత్మ. రెండింటి విషయాలు వేరు కనుక విరుద్ధము కాదు. ఆత్మ సుఖ దుఃఖాలను కలిగి లేదు. సాభాస బుద్ధి అనగా చిదాభాసతో కూడిన బుద్ధి సుఖదుఃఖాలను కలిగి ఉంది. బుద్ధి ద్వారా ఆత్మయందు ఈ సుఖ దుఃఖాలు కల్పించబడ్డాయి.

వార్తికము (సురేశ్వరాచార్యులు)-

**దుఃఖీ యది భవేదాత్మా కః సాక్షీ దుఃఖినో భవేత్**
**దుఃఖినః సాక్షితాఽయుక్తా సాక్షిణో దుఃఖితా తథా ॥560॥**

ఒకవేళ ఆత్మ దుఃఖీ అయితే, ఆ దుఃఖాన్ని కలిగిఉన్న వారికి సాక్షి ఎవరు? దుఃఖిస్తున్నవారి యందు సాక్షిత్వమనేది ఉండదు. అలాగే సాక్షి యందు దుఃఖిత్వం ఉండదు.

**నర్తే స్యాద్విక్రియాం దుఃఖీ సాక్షితా కా వికారిణః**
**ధీవిక్రియాసహస్రాణాం సాక్ష్యతోఽహమవిక్రియః ॥561॥**

వికారాలు లేకుండా దుఃఖాన్ని కలిగిఉండడం సాధ్యంకాదు. సాక్షి వికారాలు లేనది. సాక్ష్యము అయిన బుద్ధియందు వేల వికారాలు ఉన్నాయి, నేను అవికారిని.

**సుఖదుఃఖాదిసంబద్ధాం యథా దణ్డేన దణ్డినమ్**
**రాధకో వీక్షతే బుద్ధిం సాక్షీ తద్వదసంహతః ॥562॥**

ఒక వ్యక్తి కర్రను, కర్రను కలిగి ఉన్న వ్యక్తిని చూస్తున్నాడు. ఆ చూసే వ్యక్తికి కర్రతో కాని కర్రను కలిగిఉన్న వ్యక్తితో గాని ఎటువంటి సంబంధము లేదు. అలాగే సుఖదుఃఖాలతో కానీ సుఖదుఃఖాలను కలిగి ఉన్న దేహ ఇంద్రియ మనోబుద్ధుల సంఘాతముతో ఈ సాక్షికి ఎటువంటి సంబంధం లేదు.

(సశేషం)

| | |
|---|---|
| **1. మాతృ ఆశ్రమం**<br>శ్రీ శాంతి ఆశ్రమము<br>తోటపల్లి కొండలు,పిన్ : 533 446<br>వయా శంఖవరం, కాకినాడ జిల్లా<br>సెల్ :7382009962<br>రిసెప్షెన్ : 7815890094<br>e-mail : srisanthiashram@gmail.com | **4. కోటగిరి శాఖ**<br>పీస్ సెంటర్, డార్మోనా రోడ్,<br>కోటగిరి-643217, నీలగిరిజిల్లా,<br>తమిళనాడు,<br>ఫోన్ : 04266- 271945<br>e-mail: vsvmsktg@yahoo.com<br>vsvmsktg@gmail.com |
| **2. విశాఖ : శాంతి ఆశ్రమము**<br>లాసన్స్‌బే, పెదవాల్తేరు-530 017<br>విశాఖపట్నం<br>ఫోన్ : 0891 - 2538689<br>e-mail : srisanthiashramvsp@gmail.com | **5. కాకినాడ శాఖ**<br>శాంతి ఆశ్రమము,అశోక్ నగర్<br>కాకినాడ - 533 004<br>కాకినాడ జిల్లా |
| **3. విశ్వశాంతి క్షేత్రం**<br>కైలాసగిరి<br>విశాఖపట్నం | **6. పిఠాపురం శాఖ**<br>స్టువర్టు పేట,పిఠాపురం-533 450<br>కాకినాడ జిల్లా |

Website : www.srisantiashram.org



## కార్యక్రమములు-మాతృఆశ్రమం

**ది.02-11-2025 ఆదివారము :** క్షీరాబ్ది ద్వాదశి సందర్భముగా తులసి దామోదర అర్చన స్వామిని బాలానంద గారి ఆధ్వర్యములో నిర్వహించబడును.

**ది.26-11-2025 ఆదివారము :** సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భముగా స్వామిని బాలానంద గారి ఆధ్వర్యములో పూజా కార్యక్రమము జరుపబడును.

**ది.01-12-2025 సోమవారము :** గీతాజయంతి సందర్భముగా స్వామిని బాలానంద గారి ఆధ్వర్యములో గీతా పారాయణ జరుగును.

ఓంకార స్వామివారి అనుగ్రహముతో శ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ 95వ జన్మదినం సందర్భముగా శ్రీ ఓంకార స్వామీజీ వారి పాదుకాష్టోత్తర శతనామార్చన స్వామిని సేవానందగారు, స్వామిని శారదానందగారితో నిర్వహించబడింది. తదనంతరం పూజ్య మాతాజీ వారు ఆశ్రమ వాసులకు దర్శనమిచ్చారు. తదనంతరం రాచపల్లి శ్రీ రామానంద స్వామివారు దివ్యసందేశమును అందించారు. స్వామిని నిర్మలానంద మాతాజీ గారు భాగవత పద్యాలతో వాక్పుష్పాంజలిని సమర్పించారు. ఆశ్రమవాసులందరూ సంకీర్తనం చేశారు. పీఠాపురం కుక్కుటేశ్వర శర్మ అరుణ్‌శర్మ గారితో ఆయుష హోమం జరుపబడింది. మరియు అన్నదానం వస్త్రదానం జరిగింది.

**విశాఖపట్నం:** శ్రీ ఓంకార స్వామివారి అనుగ్రహముతో అట్లతద్ది రోజున స్వామీజీ అష్టోత్తర శతనామార్చన స్వామిని సేవానంద గారు, శ్రీమతి దుర్గ గారిచే నిర్వహించ బడింది. అన్నదానం, వస్త్రదానం చేశారు.

**కోటగిరి:** శ్రీ ఓంకార స్వామివారి అనుగ్రహముతో 13వ తేదీన గురుకుల బాల బాలికలతో సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, అన్నదానం, సత్సంగం పూలశెట్టి సత్యసాయి బాబాగారి ఆధ్వర్యములో గురుకుల ప్రధానోపాధ్యాయులు, సహా ఉపాధ్యాయుల సహకారంతో జరిగింది.

## శ్రీరామకృష్ణువారి ఉపదేశ రత్నాలు
### ఆత్మజ్ఞానం

1. నిన్ను నువ్వు తెలుసుకోగలిగిన రోజు భగవంతుణ్ణి తెలుసుకోగలవు. 'నేను' అనేది ఏది? చెయ్యా, కాలా, మాంసమా, రక్తమా లేక శరీరం లోని మరేదైనా భాగమా? బాగా ఆలోచించండి. 'నేను' అనేది ఏదీ లేదని నీకే తెలుస్తుంది. నీరుల్లిపాయ పొరలను ఒలచినకొద్దీ పొరలు వస్తూనే వుంటాయి. కానీ, పలుకు అనదగినదేదీ కనపడదు. అలాగే 'అహంకారంయొక్క స్వరూపం ఏమిటి?' అని పరిశోధించినప్పుడు అది అదృశ్యమైపోతుంది. చివరకు మిగిలేది ఆత్మే. చిత్స్వరూపమే. అహంకారం నశించగానే భగవంతుడు సాక్షాత్కరిస్తాడు.

## విరాళములు

1. శ్రీమతి & శ్రీ కంటిపూడి బలరామకృష్ణ & కె. భవాని గార్లు (వేట్లపాలెం) బోర్‌వెల్ (గోవులకు) నిమిత్తం 25,000/-
2. శ్రీమతి ద్వారంపూడి సుజనగారు (రాజమండ్రి) 5,000/-
3. శ్రీ యు.వి.కాశీరాజు గారు (విశాఖపట్నం) వస్త్రదానం-అన్నదానం 5,000/-
4. శ్రీ గుమ్మళ్ళ వీరభద్రరావు గారు (శాంతిఆశ్రమం) బోర్‌వెల్ (గోవులకు) నిమిత్తం 25,000/-
5. శ్రీ జె.ఎ. శాస్త్రి గారు, శ్రీమతి రాజేశ్వరి గారు (హైదరాబాదు) వస్త్రదానం-అన్నదానం 15,000/-
6. శ్రీమతి అపర్ణ శహగల్ (హైదరాబాదు) విజయదశమి సందర్భముగా అన్నదానం 25,000/-
7. శ్రీ కాపల్లి ఈశ్వరరాజు గారు మరియు జ్యోతిర్మయి (వనస్థలిపురం) గోదానం నిమిత్తం 70,000/-
8. శ్రీ కడిమిశెట్టి బుల్లిరాజు గారు (యు.కొత్తపల్లి) వీరి మామగారు అనిశెట్టి గోపాలకృష్ణా రెడ్డిగారి జ్ఞాపకార్థం అన్నదానం 5,000/-
9. శ్రీ గొర్లి శ్రీ సాయి, శ్రావ్యగారు (సికింద్రాబాద్) 50,000/-
10. శ్రీమతి డి.వి.కనకదుర్గ గారు (శాంతి ఆశ్రమం) వీరి అత్తగారు శ్రీమతి డి.బాలమ్మగారి జ్ఞాపకార్థం అన్నదానం 5,000/-
11. శ్రీ వల్లూరి సునీల్‌గారు (మండపేట) 9,999/-

## శాశ్వత అన్నదానం

1. శ్రీ మాదిరెడ్డి శివప్రసాద్ గారు (కాకినాడ) వీరి తల్లిదండ్రులు, శ్రీ మాదిరెడ్డి సత్యనారాయణ, శ్రీమతి చంద్రమతి గార్ల జ్ఞాపకార్థం మరియు వీరి శ్రీమతి సరోజగార్ల జ్ఞాపకార్థం 2,40,000/-

ఈ కష్టములు, దుఃఖములు, ఆశాభంగములు వీటి మరొక రూపమే ద్వైతస్థితి. సాధువైననూ, సన్యాసి అయినను ఎంతవఱకు ఈ ద్వంద్వములను అతిక్రమించడో అంతవరకు దుఃఖములు, బాధలు తప్పవు. ఈ మాయ లేక ద్వైతస్థితి లక్షణమట్టిది. **-పూజ్యశ్రీ ఓంకార స్వామీజీ**

వేదాంతం అనగా అహం (అహంకారమును) కూడా ఇదం (ఇది)గా అర్థం చేసుకోవడమే. **-స్వామి బోధాత్మానంద సరస్వతి**



## దాతలకు విజ్ఞప్తి

దివ్యాత్మ స్వరూపులకు సూచన. శ్రీ శాంతి ఆశ్రమమునకు విరాళము ధన రూపంలో / చెక్కు / ఎస్.బి.ఐ. కత్తిపూడి, అకౌంట్ నెం. 11003309435 కు IFSC Code : SBIN0014774 ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. మీ విరాళములకు ఇన్‌కమ్‌ట్యాక్స్ 80జి రాయితీ కలదు. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఇమెయిల్ ద్వారా మొబైల్ నంబరు 7382009962 మరియు రిసెప్షన్ నెంబరు 7815890094కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు.

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

శాంతి పత్రిక ప్రతినెలా 5వ తేదీన పోస్టు చేయబడును.

సం॥ర చందా రూ.100/-, జీవిత చందా రూ.1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే), ఎమ్.ఓ/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కత్తిపూడి అకౌంట్ నెం.11003309435, ఆన్‌లైన్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

ఎమ్.ఓ.ఫారమ్‌లో దిగువ ఫర్ కమ్యూనికేషన్ భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.

చందాకాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొనవలెను. మీ అడ్రస్ మార్పు జరిగితే, ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి. చందా వివరములు తెలుపని యెడల సొమ్ము విరాళముగా జమచేయబడును.

కార్యదర్శి, శ్రీ శాంతి ఆశ్రమం (పోస్ట్)
వయా శంఖవరం - 533 446, తూ.గో.జిల్లా

## విన్నపము

విదేశములలో వుండు ఆశ్రమ భక్తులు విరాళములు ఈ క్రింది ఎఫ్.సి.ఆర్.ఎ (Foreign Contributions Regulation Act) బ్యాంక్ అకౌంట్‌కు తమ నివాస ప్రాంతములోని తమ బ్యాంక్ అకౌంట్ నుండి ఆ దేశ కరెన్సీలో పంపగలరు. పంపిన పిదప వివరములు srisanthiashram@gmail.com అనే మెయిల్ ఐడికి మరియు mattavvs07@gmail.com తప్పకుండా పంపవలెను.

బ్యాంకు పేరు : State Bank of India, 11 Sansad Marg, New Delhi -110001

A/c Name : The Mission of peace - FCRA A/c No : 40127798428

Swift Code : SBININBB104

# శ్రీ శాంతి ఆశ్రమ ప్రచురణలు

| | |
|---|---|
| 1. శాంతి ప్రదాత శ్రీ స్వామి ఓంకార్ ఆత్మకథ | 100/- |
| 2. ఓంకార సద్బోధామృతము | 70/- |
| 3. సోహం | 10/- |
| 4. ఓం జపం | 10/- |
| 5. మౌనపు ఘడియలు | 30/- |
| 6. ప్రేమయే దైవము | 10/- |
| 7. భగత్సాక్షాత్కారము ఇప్పుడు ఇక్కడే | 10/- |
| 8. శాంతి దళములు | 10/- |
| 9. ఆధ్యాత్మిక మెరుపులు | 10/- |
| 10. సత్సంగ సందేశములు | 30/- |
| 11. ఓంకార సూక్తులు | 10/- |
| 12. ఓంకార స్తోత్ర కదంబం | 10/- |
| 13. శాంతి సూక్తులు | 10/- |
| 14. శాంతి ప్రార్థన | 20/- |
| 15. శ్రీ శాంతి స్తోత్రమాల | 30/- |
| 16. స్వామి ఓంకార్ ఆత్మదర్శిని | 20/- |
| 17. సందేశ తరంగిణి | 40/- |
| 18. నా చెల్లి పునర్జన్మ | 10/- |
| 19. నేను ఆంగ్లభాష ఎలా నేర్చుకొన్నాను. | 20/- |
| 20. శ్రీశ్రీశ్రీ ఓంకార స్వామి స్తోత్రము | 20/- |
| 21. శాంతి దూత స్వామి ఓంకార్ | 30/- |
| 22. స్వామి ఓంకార్ జీవిత విశేషాలు | 10/- |
| 23. శ్రీ శాంతి ఆశ్రమ చరిత్ర (1917-2020) | 100/- |
| 24. ధ్యానము | 30/- |
| 25. పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి దివ్య సందేశములు దేశ విదేశీయ పర్యటనలు | 50/- |
| 26. ప్రార్థనలు - ధ్యానములు | 20/- |
| 27. విశ్వ ప్రార్థన | 20/- |
| 28. శ్రీ శాంతి ఆశ్రమం శతాబ్ది సంచిక | 120/- |
| 29. నిత్య సందేశములు | 20/- |
| 30. ఆంతర్య భావనలు | 20/- |
| 31. శ్రీ ఓంకార బోధామృతం | 20/- |
| 32. నాల్గు దశలలో ఉపదేశము | 10/- |
| 33. శాంతి ప్రార్థన - స్వామి ఓంకార్ | 20/- |

This Periodical is Registered with Registar of Newspapers, New Delhi Vide R.No. 3447/57, Dt. 18-12-20 Permitted to Post Under Concessional Postage Vide AP/KD-24/2024-2026

# SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS

| | |
|---|---|
| 1. Auto Biography of swami Omkar (2 Volumes) | Rs. 150/- |
| 2. Life and Teachings of Swami Omkar | Rs. 10/- |
| 3. Soham | Rs. 10/- |
| 4. Cosmic Fast | Rs. 20/- |
| 5. Meditation | Rs. 10/- |
| 6. Om Japa | Rs. 10/- |
| 7. Control of Mind | Rs. 30/- |
| 8. Cosmic Flashes | Rs. 10/- |
| 9. In the Hours of Silence | Rs. 10/- |
| 10. The Soul of Omkar | Rs. 10/- |
| 11. How I learned English | Rs. 10/- |
| 12. Reincarnation of my Little Sister | Rs. 10/- |
| 13. God Realization Now and Here | Rs. 10/- |
| 14. Mystic Prayers and Poems | Rs. 20/- |
| 15. The Divine Voice of Omkar | Rs. 40/- |
| 16. Auto Biography of Omkar (Revised Edition) | Rs. 100/- |
| 17. Petals of Peace | Rs. 20/- |
| 18. The Story of my life and Work | Rs. 10/- |
| 19. Priceless legacy of Swami Omkar | Rs. 10/- |
| 20. The Four Initiations | Rs. 10/- |
| 21. Musings | Rs. 20/- |
| 22. Peace Prayer | Rs. 20/- |

THE MISSION OF PEACE
శ్రీ శాంతి ఆశ్రమము
పోస్టు: శాంతి ఆశ్రమము
(వయా) శంఖవరం - 533 446
కాకినాడ జిల్లా, (ఆం.ప్ర.)
ఫోన్ : 7382009962
email: srisanthiashram@gmail.com
www: www.srisantiashram.org

Book Post

Published by MVV Satyanarayana on behalf of The Mission of Peace - Sri Santi Ashram and printed at Mohan Graphics, Kakinada - 533 001. Ph:0884-2361419 and Published at Thotapalli Hills-533 446, Ph: 73820 09962 Editor : Swamini Vinamrananda